సాక్షి 24|7
పశ్చిమగోదావరి
శనివారం 19-8-2017

3లో ఇక బాదుడే
సో స్వీట్ 7లో
10లో గురువులకు దిగాలు
తపాలా ఉద్యోగుల సమ్మె 11లో

ఇసుక మస్కా


గోదావరిలో ఇసుక తవ్వకాలు

- **10** జిల్లావ్యాప్తంగా అధికారిక ర్యాంపులు
- **5** మూతపడిన అధికారిక ర్యాంపులు
- **26** అనధికార ర్యాంపులు
- **4000** క్యూబిక్ మీటర్లు రోజుకు ఇసుక తవ్వకాలు

(అనధికారికంగా ఇంకా ఎక్కువే)

- ధరల నిర్ణయంలో తిరకాసు
- రవాణాచార్జీల మోత
- జిల్లా శాండ్ మైనింగ్ కమిటీ తీరు
- వినియోగదారునిపై భారం
- ర్యాంపుల మూసివేత

ఇసుక అక్రమాల వల్ల ప్రభుత్వ ప్రతిష్ట మసకబారుతోందని గ్రహించిన సర్కారు.. ఆత్మరక్షణలో పడింది. ఉచిత ఇసుక ఇస్తున్నా.. రవాణా, సేకరణ కూలీల పేరుతో దోపిడీ జరుగుతోందని గుర్తించి కొత్త ధరలు నిర్ణయించాలని జిల్లా అధికారులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఇటీవలే సమావేశమైన జిల్లా శాండ్ మైనింగ్ కమిటీ కొత్త ధరల్లోనూ తిర కాసుపెట్టింది. రవాణా చార్జీలను భారీగా పెంచింది. ఫలితంగా వినియోగదారునిపై భారం పడనుంది. అదే సమయంలో కూలీల రేట్లలో కోత విధించింది. ఈ ధరలూ లోపభూయిష్టంగా ఉన్నాయనే వాదన సర్వత్రా వ్యక్తమవుతోంది.

2లో

చిగురుటాశ

నేడు వరల్డ్ ఫొటోగ్రఫీ డే



చినుకు తడికి చిగురు తొడిగే చెట్టమ్మా.. మా ఆశల కల్పతరువు నీవమ్మా.. అంటూ ఎండిన మోడుపై వాలి పక్షులు కిలకిలారావాలు చేస్తున్నట్టుంది కదూ.. ఈ చిత్రం. కాళ్ల మండలం ఏలూరుపాడులోని ఓ తోటలో శుక్రవారం సాయంత్రం కనువిందు చేసిన ఈ దృశ్యం ప్రకృతి రమణీయతకు అద్దం పట్టింది. ఆకులన్నీ రాలిన చోటే కొత్త చిగురు కనిపిస్తుందన్న నగ్న సత్యాన్ని చాటింది. - కాళ్ల


పట్టిసీమను పరిశీలించేందుకు వస్తున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్

మొక్కుబడి పరిశీలన

- ముఖ్యమంత్రిపై ప్రశంసల వర్షం
- నిర్వాసితులను కలవని వైనం
- పనులు ఇంకా బాగా జరగాలని సూచన
- గంటన్నరలో ముగిసిన పర్యటన
- ఇదీ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తీరు

వివరాలు 2లో ▶



కొవ్వూరులో మూతపడిన ఇసుక ర్యాంపు



కొవ్వూరులో ర్యాంపు మూత పడడంతో ఒడ్డుకు చేరిన ఇసుక సేకరణ పడవలు

ఇసుక మస్కా!

కొవ్వూరు/ఏలూరు మెట్రో :

చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందాన ఇన్నాళ్లూ అధికారపార్టీ నేతలే గోదావరిలో అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు సాగించినా పట్టించుకోని సర్కారు ఇప్పుడు ఆత్మరక్షణలో పడింది. అప్రతిష్టను తొలగించుకునేందుకు నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది. దీంతో చర్యలకు ఉపక్రమించిన జిల్లా శాండ్ మైనింగ్ కమిటీ ఇటీవలే ఇసుక లోడింగ్, రవాణాల ధరలను నిర్ణయించింది. ఈ ధరల కంటే అధికంగా వసూలు చేసినా.. ఇసుకను నిల్వ చేసినా.. క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపాలని మండల అధికారులకు ఆదేశాలిచ్చింది.

ఇప్పటివరకూ ఇలా..


ప్రభుత్వం ఇసుక ఉచితమంటూ ప్రకటించినా.. కొందరు ఇష్టానుసారంగా రీచ్‌ల్లో వ్యాపారం చేస్తున్నారు. అధికారపార్టీ నేతలే రూ.కోట్లు కొల్లగొట్టారు. నాయకులు వారి అనుచరులు ఇసుక రీచ్‌లను కబ్జా చేశారు. ట్రాక్టర్ లోడుకు రూ.500ల నుంచి 800ల వరకు చెల్లించాలంటూ అనధికార ధరలను నిర్ణయించారు. కొన్ని చోట్ల అక్రమ వసూళ్లకు దిగారు. నదీగర్భాలను ఇష్టారీతిన తవ్వేశారు. గూటాల, పోలవరం, నర్సాపురం, కొవ్వూరు, కుకునూరు, నిడదవోలు, వాడపల్లి, తాళ్ళపూడి, విజయరాయి, పెదవేగి ఇసుక ర్యాంపుల్లో టీడీపీ నేతలు తవ్వకాలకు బరి తెగించారు. ఒకానొక దశలో వారి ఆగడాలకు అడ్డువెళ్లేందుకు అధికారులూ వెనుకడుగు వేశారు. కనీసం ప్రభుత్వ పనులకూ ఇసుక లభించని దుస్థితి నెలకొందంటే పరిస్థితిని అర్థంచేసుకోవచ్చు. ఇది ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను పెంచింది. దీంతో పరిస్థితి చేయి దాటిపోతుందని గ్రహించిన సర్కారు అప్రమత్తమైంది.

కొత్త ధరలివీ..

ప్రభుత్వ పథకాలకు వెయ్యి క్యూబిక్‌మీటర్ల ఇసుక అవసరమైనప్పుడు మండల స్థాయిలో ఉన్న కమిటీకి (తహసీల్దార్, ఎంపీడీఓ, ఎస్‌హెచ్‌ఓ) సంబంధిత శాఖ ఇంజినీరు దరఖాస్తు చేస్తే తేదీ, సమయం, ఎంత మేర తీసుకోవచ్చు, ఏ రీచ్‌కి వెళ్లాలి అనే వివరాలతో అనుమతి పత్రం ఇస్తారు. దీని ద్వారా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఇసుక తీసుకెళ్లవచ్చు. సామాన్యులైతే రీచ్‌కి రానుపోను వాహనాల రవాణా చార్జీ మొదటి 5 కిలోమీటర్లు రూ.400, తరువాత 10 కిలోమీటర్లు దాటిన ప్రతి ఒక కిలోమీటరుకు రూ.28 చెల్లించాలి. జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా సరే ట్రాక్టర్ ఇసుక లోడింగ్‌కు రూ.300 చొప్పున చెల్లించాలి. రానుపోను 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న రీచ్ నుంచి ఎవరైనా ఇసుక తీసుకువచ్చి ఇస్తే వినియోగదారుడు రూ.900లు చెల్లించాలి. దీనికి పడవ, కూలీల ఖర్చులు అదనం అంతకుమించి నయాపైసా ఇవ్వాల్సిన అవసరం లేదు. జిల్లాలో పారిశ్రామికవేత్తలు, బడా బిల్డర్లు, ఎక్కువ మొత్తంలో ఇసుక అవసరమైతే నేరుగా జిల్లా గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాలి. జిల్లాలో ఏ రీచ్ నుంచైనా ట్రాక్టర్‌తో తప్ప ఇతర పెద్ద వాహనాలతో రవాణా చేయడానికి వీల్లేదు.

రీచ్‌లలో ఇలా..

పడవల ద్వారా ఇసుక సేకరించే ర్యాంపుల్లో పడవలు, కూలీల నిమిత్తం యూనిట్‌కి రూ.800, పడవల ద్వారా నిడదవోలు వరకు తరలిస్తే యూనిట్‌కు రూ.1,000, ఓపెన్ రీచ్‌ల్లో మనుషుల ద్వారా లోడ్‌చేస్తే రూ.500 చొప్పున ధర నిర్ణయించారు. ర్యాంపుల్లో మాత్రం ఈ ధరలు ఎక్కడా అమలు కావడం లేదు. యూనిట్ ఇసుక రూ.1,200 నుంచి రూ.1,500 వరకు విక్రయిస్తున్నారు. దీంతో అధికారులు చర్యలకు ఉపక్రమించారు.



ఇసుక ర్యాంపుల్లో అమలు చేయాల్సిన ధరలు తెలిపే ఫ్లెక్సీ బ్యానర్

నిర్వాహకులు అఫిడవిట్ ఇవ్వాలి

ధరలతోపాటు కొన్ని నిబంధనలూ విధించారు. ర్యాంపులో నిర్వాహకులు అఫిడవిట్ ఇవ్వాలని జిల్లా కమిటీ ఆదేశించింది. ఈ విషయాన్ని శుక్రవారం కొవ్వూరు ఆర్డీఓ అధికారులతో జరిగిన సమావేశంలో వెల్లడించారు. నిబంధలు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. జిల్లా కమిటీ సూచన మేరకు స్థానిక పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, కానిస్టేబుల్‌తో పర్యవేక్షక కమిటీ ఏర్పాటు చేసి ర్యాంపులపై నిఘా ఉంచాలని చెప్పారు. రోజువారీగా ఎంత ఇసుక తవ్వుతున్నారు? ఎవరికి ఎంత విక్రయిస్తున్నారు? వారి ఆధార్ నంబర్లతో సహా నమోదు చేయాలని నిబంధన విధించినట్టు వెల్లడించారు. దీనిలోభాగంగా ఓ కమిటీ ఏర్పాటు చేసుకునే వరకూ శుక్రవారం నుంచి మండలంలోని ర్యాంపులను తాత్కాలికంగా మూసివేస్తున్నట్టు వెల్లడించారు.

పడవల నిర్వాహకుల గగ్గోలు

ప్రస్తుతం పడవల ద్వారా ఇసుక సేకరణకు కార్మికులకు యూనిట్‌కి రూ.700, లోడింగ్ నిమిత్తం రూ.60 చెల్లిస్తున్నారు.ఇసుక సేకరణ కు పడవకు ఆయిల్ ఖర్చు రూ.50 చొప్పున అవుతున్నట్టు నిర్వాహకులు చెబుతున్నారు. ఈలెక్కన రూ.810 అవుతుంటే రూ.800 ధర నిర్ణయిస్తే ఎలా గిట్టుబాటు అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశిస్తున్నారు. లేదంటే పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఇన్నాళ్లు ఓపెన్ ర్యాంపుల్లో పొక్లెయిన్ల సాయంతో నదిలో రోడ్లు వేసి తవ్వకాలు సాగించినా పట్టించుకోని ప్రభుత్వం ఇప్పుడు కొరడా ఝుళిపించడం విమర్శలకు తావిస్తోంది. అవసరమైతే కార్మికులకు ఇచ్చే వేతనంలో రూ.100 తగ్గించుకుంటే గిట్టుబాటు అవుతుందని ఆర్డీవో శ్రీనివాసరావు పడవల నిర్వహకులకు సూచించడం కొసమెరుపు.

రవాణా మోత

వాస్తవానికి ఐదు యూనిట్ల ఇసుక కొవ్వూరు నుంచి ఏలూరుకు సరఫరా చేయడానికి కిరాయి రూ.8వేల నుంచి రూ.8,500 తీసుకుంటున్నారు. జిల్లా కమిటీ మాత్రం యూనిట్‌కి రూ.2,100 చొప్పున ధర నిర్ణయించింది. అంటే ఐదు యూనిట్‌లకు రూ.10,500 చెల్లించాల్సి వస్తుంది. కొవ్వూరు నుంచి జంగారెడ్డిగూడెం 54 కిలోమీటర్లు వస్తుంది. గరిష్టంగా కిరాయి రూ.5,500 నుంచి రూ.6వేల మధ్య ఉంటుంది. అటువంటిది జిల్లా కమిటీ మాత్రం కిరాయి యూనిట్ ఇసుక రవాణాకు రూ.1,700 నిర్ణయించింది. అంటే ఐదు యూనిట్లకు రూ.8,500 అవుతుంది. అంటే లబ్ధిదారుడిపై సుమారు రూ.2వేలు కిరాయి భారం పడుతుంది. సుమారు 80 కిలోమీటర్లు దూరంలో ఉన్న భీమవరానికి ఇదే కిరాయి నిర్ణయించారు. సుమారు 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న తణుకు, తాడేపల్లిగూడెం, 40 కిలోమీటర్లు దూరంలో ఉన్న నల్లజర్లకు యూనిట్ రవాణాకు రూ.1,000 చొప్పున నిర్ణయించారు. అంటే మూడు చోట్ల ఎక్కడికి వెళ్లినా అదే కిరాయి చెల్లించాల్సి ఉంటుంది. ఐదుయూనిట్లకు రూ.5 వేలు కిరాయి నిర్ణయిస్తే వాస్తవంగా లారీ కిరాయి మాత్రం రూ.3,500 నుంచి రూ.4వేలు ఉంది. రెండు యూనిట్‌ల లారీలకు గతంలో ప్రభుత్వం నిర్ణయించిన కిరాయి కిలోమీటరుకు రూ.65లు, ఐదు యూనిట్ల లారీకి రూ.120 చొప్పున నిర్ణయించింది.ఈలెక్కన చూసినా జిల్లా కమిటీ నిర్ణయించిన కిరాయి ప్రస్తుతం మార్కెట్‌లో తీసుకుంటున్న కిరాయిల కంటే అధికంగానే ఉన్నాయి. కిరాయిల బాదుడు అధికారికం కానుండడంతో ఇసుక ధర లబ్ధిదారులకు మరింత భారంగా మారే అవకాశం ఉంది.

ఒక్కొక్కటిగా మూతపడిన ర్యాంపులు

నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని, అనుమతు లేవన్న కారణంతో ఇరవై రోజుల క్రితం వాడపల్లి ర్యాంపును మూసివేశారు. వారం క్రితం అధిక ధరలకు ఇసుక అమ్మకాలు చేస్తున్నారని ఔరంగాబాద్ ర్యాంపును మూసివేశారు. వారం క్రితం తాడిపూడి ర్యాంపులో ఇసుక నిల్వ చేసే ప్రాంతంలో వరద నీరు చేరడంతో తవ్వకాలు తాత్కలికంగా నిలిచిపోయాయి. జిల్లాలో అధికారిక ర్యాంపులు పది ఉన్నాయి. వీటిలో తాడిపూడి, ప్రక్కిలంక, కొవ్వూరు, ఔరంగాబాద్ ర్యాంపుల్లో మాత్రమే పడవల సాయంతో తవ్వకాలు చేస్తున్నారు. తాడిపూడి, ఔరంగబాద్ ర్యాంపులు గతంలోనే మూత పడగా ప్రక్కిలంక, కొవ్వూరు ర్యాంపులు శుక్రవారం సాయంత్రం నుంచి తాత్కాలికంగా మూతపడ్డాయి. ప్రస్తుతం గోదావరికి వరదలు రావడంతో ఇసుక తవ్వకాలు అంతంతమాత్రంగానే సాగుతున్నాయి. ఇప్పుడు ఉన్న ర్యాంపులు మూసివేయడంతో ఇసుక కష్టాలు మళ్లీ మొదటికి వచ్చే అవకాశాలున్నాయి.

మొక్కుబడి పరిశీలన

పోలవరం : పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు ఇంకా బాగా జరగాలని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ హుకుంసింగ్ అభిప్రాయ పడ్డారు. 2019 నాటికి అంధ్రప్రదేశ్ నీటి కొరత లేకుండా, మిగులు జలాలతో ఉంటుందని చెబుతూనే.. ఆయన పై విధంగా వ్యాఖ్యానించారు. శుక్రవారం హుకుంసింగ్ ఆధ్వర్యంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పోలవరం ప్రాజెక్టు పనులను, పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సందర్శించింది. గంటన్నర వ్యవధిలో ప్రాజెక్టు నమూనా, వ్యూ పాయింట్, స్పిల్‌వే, గేట్ల తయారీ, పట్టిసీమ డెలివరీ పాయింట్, హెడ్‌వర్క్స్‌ను పరిశీలించింది. దీంతో పర్యటన మొక్కుబడిగా సాగిందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. గేట్ల తయారీ ప్రాంతంలో హుకుంసింగ్ విలేకరులతో మాట్లాడుతూ దేశంలోనే ఏపీ ముందంజలో ఉంటుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపుతో ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని, ప్రత్యక్షంగా పనులు పరిశీలించడం కోసం వచ్చామని పేర్కొన్నారు. తొమ్మిది రాష్ట్రాల నుంచి కమిటీ సభ్యులు వచ్చారని వివరించారు. గేట్ల తయారీలో పనిచేస్తున్న కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ పోలవరం ద్వారా నీరు దొరుకుతుంది, ఆకలి తీరుతుందని పేర్కొన్నారు. దేశంలోనే పెద్ద ప్రాజెక్టు కోసం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి కార్మికులుగా పనులు చేయటం అభినందనీయమన్నారు. ముందుగా ప్రాజెక్టు నమూనాను పరశీలిస్తున్న సమయంలో ఎంత భూసేకరణ చేశారు? దానిలో ఎంత సాగుభూమి అని హుకుంసింగ్ ప్రశ్నించారు. అయితే అధికారుల నుంచి సమాధానం లేదు. అలాగే కమిటీని కలవకుండా నిర్వాసితులపై ఆంక్షలు విధించారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ శనివారం భూగర్భ జలాలు, జలవనరులపై సమీక్షిస్తుందని పేర్కొన్నారు. ఏపీతోపాటు పంజాబ్, చండీఘడ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో జలవనరులపై స్టడీటూర్ చేస్తుందన్నారు. ఎంపీ మాగంటి మురళీమోహన్ మాట్లాడుతూ ప్రాజెక్టు పనులపై పార్లమెంటరీ కమిటీ సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. 2019 నాటికి ప్రాజెక్టు పూర్తి అవుతుందని, 2018 నాటికి నీటిని విడుదల చేసే అవకాశం ఉందన్నారు. కమిటీ సభ్యులు వి.సత్యభామ, అపారపు పద్దార్, సర్దార్ బల్వేందర్ ఎస్.బున్దర్, హర్షవర్ధన్‌సింగ్ దుంగారపు, ఆనంద భాస్కర్ రాపోలు, ప్రదీప్ టమ్టా, సిదాంత్ మహపాత్ర, మంత్రి పితాని సత్యన్నారాయణ, ఎంపీ మాగంటి బాబు, జలవనరుల కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, పీపీఏ అథారిటీ సభ్యుడు ఆర్.కె.గుప్తా, ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ శివకుమార్, అదనపు డైరెక్టర్ కుషల్ శంకర్, కలెక్టర్ కాటంనేని భాస్కర్, ఎస్ఈ.వి.ఎస్.రమేష్ బాబు పాల్గొన్నారు.



వ్యూ పాయింట్ నుంచి పోలవరం పనులను పరిశీలిస్తున్న స్టాండింగ్ కమిటీ బృందం

ఇక బాదుడే..!

- త్వరలో కొత్త మోటారు వాహన చట్టం
- నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు
- రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం



తణుకులో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

తణుకు : మందుబాబులూ జర జాగ్రత్త... ఇకపై మద్యం తాగి వాహనం నడుపుతూ తనిఖీల్లో పోలీసులకు చిక్కారో వాళ్లు వేసే జరిమానాలకు తాగిన మందుకు ఎక్కిన మత్తు దిగిపోవడం ఖాయం. మీ ఇంట్లో పిల్లలకు మైనార్టీ తీరకుండానే వాహనం చేతికిచ్చారో మీరు బుక్కవుతారు. ఎందుకంటే మైనార్టీ తీరకుండా వాహనం నడిపితే పోలీసులు వేసే జరిమానాలు భారీగానే ఉండబోతున్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం త్వరలో కొత్త మోటారు వాహన చట్టాన్ని అమల్లోకి తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇదే చట్టం అమల్లోకి వస్తే నిబంధనలు ఉల్లంఘించిన వారికి భారీ జరిమానాల నుంచి తప్పించుకోలేరు. జిల్లాలో ఇప్పటికే రవాణా, పోలీసు శాఖలు సంయుక్తంగా దాడులు నిర్వహిస్తూ భారీ ఎత్తున జరిమానాలు విధిస్తున్నారు. జిల్లాలో సరాసరి నెలకు 45 వేల కేసులు నమోదవుతుండగా సుమారు రూ.కోటి వరకు జరిమానాల రూపంలో ప్రభుత్వ ఖజానాకు చేరుతోంది. కొత్త మోటారు వాహన చట్టం అమల్లోకి వస్తే జరిమానాల ద్వారా వచ్చే ఆదాయం రెట్టింపవుతుందని అధికారులు భావిస్తున్నారు. అయితే ఇదే సమయంలో వాహన ప్రమాదంలో మృతి చెందిన బాధితులకు మాత్రం ప్రస్తుతం అందుతున్న పరిహారం రూ.25 వేల నుంచి రూ.2 లక్షలకు చేరనుంది. ఈ చట్టం ద్వారా 2020 నాటికి యాభైశాతం రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది.

భారీమొత్తంలో జరిమానాలు

ఇటీవలకాలంలో పెరుగుతోన్న రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఉపరితల రవాణా శాఖ ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన మోటారు వాహనాల సవరణల బిల్లు -2017 రాజ్యసభలో ఆమోదించడానికి కృషి చేస్తోంది. ఇప్పటికే లోక్‌సభలో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. రాజ్యసభలో కూడా ఆమోదం పొంది అమల్లోకి వస్తే ఉల్లంఘనలపై భారీగా జరిమానాలు, శిక్షలు అమలు కానున్నాయి. తాజా చట్టం ప్రకారం ఇకముందు భారీ జరిమానాలతో వాత పెట్టనున్నారు. ప్రస్తుతం మందుతాగి వాహనాలు నడిపిన వారికి జరిమానాలు, కేసుల నమోదుతో పాటు అభియోగపత్రాలు దాఖలు చేస్తున్నారు. అయితే తాజా చట్టం ప్రకారం ప్రకారం ప్రస్తుతం ఉన్న రూ.2 వేల జరిమానా కనీస మొత్తంగా రూ.10 వేలకు పెరగనుంది. నిర్లక్ష్యంగా వాహనం నడిపే వారికి ప్రస్తుతం విధిస్తున్న రూ.వెయ్యి ఇకపై రూ.5 వేలు కానుంది. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడిపితే ఇప్పుడు రూ.500 జరిమానా విధిస్తున్నారు. రాబోయేరోజుల్లో రూ.5 వేలు వద్దన తప్పదు. అతివేగంతో వాహనం నడిపితే విధించే రూ.400 జరిమానా రూ.2 వేలకు పెరగనుంది. వాహనం నడుపుతూ సెల్ మాట్లాడితే ఇకపై రూ.5 వేలు జరిమానా చెల్లించాల్సి రానుంది.

సాయం అందిస్తే పారితోషికం

రోడ్డు ప్రమాదం జరిగితే బాధితులకు సాయం అందించిన పాపానికి ఇన్నాళ్ల వారిని సాక్ష్యం పేరుతో పోలీసుస్టేషన్, న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి ఉండేది. కొత్త చట్టంలో వారికి ఉపశమనం కల్పించారు. సహాయం చేసేందుకు ముందుకు వచ్చే గుడ్ సమారిటన్‌లకు అభయం చేకూర్చేలా వారికి పారితోషికం అందించేలా సవరణలు చేశారు. వారితో కేసులకు సంబంధం లేకుండా చూస్తారు. ప్రమాదంలో సాయం చేసిన వారు ఎవరనేది పోలీసులకు లేదా వైద్య సిబ్బందికి వెల్లడించడం గుడ్‌సమరిటన్ ఇష్టంపై ఆధారపడి ఉంటుంది. మరోవైపు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ. 2 లక్షల పరిహారం అందించనుంది. ఇప్పటి వరకు రూ. 25 వేలు ఇస్తుండగా ప్రమాదంలో బాధితులకు ఆసరాగా నిలిచేందుకు మోటారు వాహనాల ప్రమాద నిధిని ఏర్పాటు చేయనున్నారు. ప్రమాద బాధితులకు గరిష్టంగా ఆర్నెల్ల లోపు బీమా సొమ్ము అందించాల్సి ఉంటుంది. ప్రమాద తీవ్రతను బట్టి పరిహారం పెరిగే అవకాశమూ ఉంటుంది. ఇకపై వాహన రిజిస్ట్రేషన్‌కు, డ్రైవింగ్ లైసెన్సు పొందడానికి ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేయనున్నారు. మరోవైపు డ్రైవింగ్ లైసెన్సు కాలపరిమితి ముగిసిన తర్వాత నెలలోపు మాత్రమే దాన్ని రెన్యువల్ చేయించుకోవాల్సి వచ్చేది. ఈ గడువును ఏడాది వరకు పొడిగించనున్నారు.

డ్రైయిన్‌లో పడి యువకుడి మృతి

పాలకోడేరు : జాతీయ రహదారిపై పెన్నాడలో డ్రైయినేజీలో పడి ఒక యువకుడు మృతి చెందిన ఘటన ఇది. పెన్నాడ గ్రామంలో జాతీయ రహదారి పక్కనే చేబోలు రామకృష్ణ కాంప్లెక్స్ వద్ద డ్రైయినేజీ ఉంది. ఆ డ్రైయినేజీలో గురువారం రాత్రి అదే గ్రామానికి చెందిన అల్లు సూరిబాబు(25) అనే యువకుడు ప్రమాదవశాత్తూ పడి ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు అవివాహితుడు మద్యం సేవించడం వల్లనే చనిపోయి ఉండవచ్చని పోలీసులు చెబుతున్నారు. కేసు నమోదు చేసి మృత దేహాన్ని భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు ఏఎస్సై ఎస్‌బీవీజీ కుమార్ తెలిపారు. సూరిబాబు లారీ క్లీనర్‌గా పనిచేస్తూ జీవిస్తున్నాడు. గురువారం అతని పుట్టిన రోజు సందర్భంగా స్నేహితులకు పార్టీ ఇచ్చి అంతలోనే చనిపోయాడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే డ్రైయినేజీకి ఎటువంటి రక్షణ గోడను అధికారులు నిర్మించకపోవడం వల్లనే అతను చనిపోయాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఇక్కడ ప్రమాదకరపరిస్థితిపై గతంలో పలుమార్లు 'సాక్షి' కథనాలు కూడా ప్రచురించింది.

ఇద్దరు వ్యక్తులకు జైలుశిక్ష

ఏలూరు (సెంట్రల్) : ఆటో డ్రైవర్‌ను బెదిరించి డబ్బులు, సెల్‌ఫోన్ దొంగిలించిపోయిన కేసులో నేరం రుజువు కావడంతో ఇద్దరు నిందితులకు మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం శుక్రవారం తీర్పు చెప్పింది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... లింగపాలెం మండలం యడవల్లి గ్రామానికి చెందిన కాకన పాస్కర్ అనే ఆటో డ్రైవర్ గత ఏడాది జనవరి 19వ తేది రాత్రి ఏలూరు వచ్చాడు. తిరిగి వెళ్లే సమయంలో ఖండ్రిక గూడెంకు చెందిన గొరిపోగు రాజు, తంగెళ్లమూడి ఇజ్రాయిల్ పేటకు చెందిన కొండగుడి నాని అనే ఇద్దరు వ్యక్తులు పాస్కర్ ఆటో ఎక్కి ఎఫ్‌సీఐ గోడౌన్స్ వద్ద తీసుకువెళ్లమన్నారు. ఆటో గోడౌన్స్ వద్దకు వెళ్లే సరికి వారిద్దరూ కలసి పాస్కర్‌ను బెదిరించి అతడి వద్ద ఉన్న రూ.230 నగదు, సెల్‌ఫోన్ దొంగిలించి పరారయ్యారు. దాంతో పాస్కర్ టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అప్పటి సీఐ ఉడత బంగార్రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నేరం రుజువుకావడంతో నిందితులు ఇద్దరికి మూడు నెలల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమానా విధిస్తూ స్పెషల్ మొబైల్ కోర్టు న్యాయమూర్తి ఆర్.వెంకటేశ్వరశర్మ తీర్పు ఇచ్చారు.

అత్యాచారం కేసులో యువకుడి అరెస్ట్

తాడేపల్లిగూడెం రూరల్ : బాలికను అత్యాచారం చేసిన నేరంపై ఒక యువకుడిని అరెస్టు చేసినట్టు రూరల్ పోలీసులు తెలిపారు. శుక్రవారం వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెంటపాడు మండలం ప్రత్తిపాడు గ్రామానికి చెందిన బాలిక (17)ను అదే గ్రామానికి చెందిన మల్లిపూడి మంగరాజు(28) ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి తాడేపల్లిగూడెం మండలం జగ్గన్నపేట తీసుకెళ్లి ఆమెపై అత్యాచారం చేశాడు. ఈ ఘటన గత ఏడాది మార్చిలో జరిగింది. అదే నెల 8వ తేదీన బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు పట్టణ సీఐ ఎంఆర్ఎల్ఎస్ఎస్ మూర్తి ఆధ్వర్యంలో రూరల్ ఎస్సై బి.శ్రీనివాస్ దర్యాప్తు చేశారు. ఈ కేసులో నిందితుడు మంగరాజును అరెస్టు చేసినట్టు చెప్పారు.

కిడ్నాప్ కేసులో నిందితుడి అరెస్ట్

ఏలూరు (సెంట్రల్) : బాలికను బలవంతంగా తీసుకువెళ్లిన కేసులో నిందితుడిని త్రీటౌన్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రీటౌన్ ప్రాంతానికి చెందిన ఓ బాలిక ఈ నెల 12వ తేదీన స్నేహితురాలి పెళ్లికి వెళుతున్నాని ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దాంతో కుటుంబసభ్యులు తన కుమార్తె కనిపించడం లేదని త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. పోలీసుల విచారణలో ఆ బాలికను వట్లూరు హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన కోరం ప్రతాప్‌కుమార్ అలియాస్ పండు అనే యువకుడు బలవంతంగా తీసుకు వెళ్లినట్టు నిర్ధారణ కావడంతో ఆ కేసును కిడ్నాప్‌కేసుగా మార్చారు. నిందితుడు పండును శుక్రవారం ఎస్సై ఎ.పైడిబాబు అరెస్ట్ చేశారు.

చోరీ కేసులో ఐదు నెలల జైలు

రావులపాలెం (కొత్తపేట) : బైక్ చోరీ కేసుల్లో నిందితుడికి కోర్టు ఐదు నెలల జైలు శిక్ష విధించినట్టు ఎస్సై సీహెచ్ విద్యాసాగర్ తెలిపారు. ఈ ఏడాది మార్చి 8న మండలంలోని ఊబలంకకు చెందిన గొలుగూరి సుధాకరరెడ్డి బైక్ చోరీకి గురైంది. అదే గ్రామంలో మార్చి 12న దామోదర శ్రీనివాస్ బైక్ చోరీ జరిగింది. ఈ చోరీలపై అప్పటి ఎస్సై పీవీ త్రినాథ్, అదనపు ఎస్సై పి.శోభనకుమార్ కేసులు నమోదు చేశారు. ఈ చోరీలకు పాల్పడిన పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం మండలం రేలంగికి చెందిన ఆచెట్టి నగేష్‌ను పోలీసులు అరెస్టు చేసి బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరువర్చగా కొత్తపేట జేఎఫ్‌సీఎం కోర్టు మేజిస్ట్రేట్ వి.వెంకటేశ్వరరావు ఐదు నెలల జైలు శిక్ష విధించారు.

కుమార్తె కనిపించడం లేదని ఫిర్యాదు

బుట్టాయగూడెం: తమ కుమార్తె కనిపించడంలేదని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్టు హెడ్ కానిస్టేబుల్ గోపాలకృష్ణ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని తూర్పు రేగులకుంటకు చెందిన పోతురాజు కుమార్తె జంగారెడ్డిగూడెంలోని డిగ్రీ కళాశాలలో చదువుతోంది. ఈ నెల 11న కళాశాలకు వెళ్లి తిరిగి రాకపోవడంతో తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హెచ్‌సీ తెలిపారు.

పోలీసుల కళ్లుగప్పి తాటిచెట్టుపైకెక్కి..!

- పారిపోయేందుకు ఖైదీ యత్నం
- గాలించి పట్టుకున్న పోలీసులు

చింతలపూడి : తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి కోర్టుకు తీసుకువచ్చిన నాగేంద్ర అనే ఖైదీ పోలీసుల కళ్లుగప్పి పరారైన ఘటన శుక్రవారం జరిగింది. దీంతో ఎస్కార్ట్ పోలీసులకు ముచ్చెమటలు పట్టాయి. పోలీసులు గాలించి చాకచక్యంగా తాటిచెట్టుపై నక్కి దాక్కున్న నిందితుడిని పట్టుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. ఖమ్మంజిల్లా అశ్వారావుపేటకు చెందిన సున్నం నాగేంద్రబాబు పలు కేసుల్లో నేరం రుజువు కావడంతో రాజమండ్రి సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. తడికలపూడి పోలీస్‌స్టేషన్ పరిధిలో మోటారు సైకిల్ చోరీ కేసులో నాగేంద్ర నిందితుడు. దీంతో శుక్రవారం ఈ కేసుకు సంబంధించి చింతలపూడి కోర్టులో వాయిదా ఉండటంతో తడికలపూడి పోలీసులు రాజమండ్రి నుంచి కోర్టుకు తీసుకు వచ్చారు. కోర్టు సమీపంలో నాగేంద్ర మూత్ర విసర్జనకు వెళ్లాలని చెప్పి పోలీసుల కళ్లు గప్పి పరారయ్యాడు. చేతికి బేడీలు ఉన్నా.. కోర్టు ఎదురుగా ఉన్న పొలాలకు అడ్డుపడి పరారయ్యాడు. ఉర్లగూడెం గ్రామ సమీపంలోని తాడి చెట్టుపైకి ఎక్కి కూర్చున్నాడు. దీంతో ఎస్కార్ట్ కానిస్టేబుళ్లు అతనిని వెంబడించారు. చాకచక్యంగా తాడిచెట్టుపై కూర్చున్న నాగేంద్రను గుర్తించి పట్టుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపరిచి తిరిగి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.


ముగ్గురి యువకులపై కేసు నమోదు

తణుకు : తణుకు మండలం పైడిపర్రు గ్రామానికి చెందిన మహిళపై దాడి చేసిన ఘటనలో ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసినట్టు రూరల్ పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన పితాని మహాలక్ష్మికి 8, 9 తరగతులు చదువుతున్న అమ్మాయిలు ఉన్నారు. రోజూ వీరు సైకిళ్లపై స్కూలుకు వెళ్లి వస్తుంటారు. నిత్యం వీరిని దారిలో అదే గ్రామానికి చెందిన చీర్ల అంజి, పప్పుశెట్టి సాయికిరణ్, ఆనందారి సతీష్ వేధింపులకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని ఇటీవల పెద్దమనుషుల సమక్షంలో పెట్టడంతో యువకులను వారించి హెచ్చరించారు. దీన్ని అవమానంగా భావించిన ముగ్గురు యువకులు శుక్రవారం బాలికల తల్లి పితాని మహాలక్ష్మిని దారి కాచి ఆమెపై దాడికి పాల్పడ్డారు. దీనిపై బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై సీహెచ్‌వీ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.



మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

దివ్యాంగులకు ఉపాధి మార్గం

- ఏపీ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ
- నేటి నుంచి జిల్లాలో తొలి విడత ప్రత్యేక శిబిరాలు
- శారీరక వైకల్యం ఉన్నవారు, బధిరులు, అంధులకు అవకాశం

నిడమర్రు :

దివ్యాంగులు వివిధ రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం తరపున ఉచితంగా శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎంపిక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి.ప్రసాదరావు తెలిపారు. యూత్ ఫర్ జాబ్స్ ఫౌండేషన్ సహకారంతో ఈ శిక్షణ అందించి వారికి ఆయా రంగాల్లోని ప్రైవేటు కంపెనీల్లో ఉపాధి కల్పించే లక్ష్యంతో ఈ ఎంపిక శిబిరాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఆ వివరాలు తెలుసుకుందాం..

ఉచిత శిక్షణ, వసతి సౌకర్యం

శనివారం నుంచి నిర్వహిస్తున్న శిబిరాలకు శారీరక వైకల్యం ఉన్నవారు, బధిరులు, అంధులు మాత్రమే హాజరు కావాలి. ఎంపికైన వారికి రాజమండ్రి, విజయవాడ పట్టణాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ సంస్థల్లో ఉచిత వసతి కల్పించి శిక్షణ అందిస్తారు.

నేటి నుంచి ఎంపిక శిబిరాలు

శనివారం నుంచి జిల్లాలో అర్హులైన దివ్యాంగ అభ్యర్థులను ఎంపిక చేసేందుకు శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఎంపిక శిబిరాల్లో యూత్ ఫర్ జాబ్స్ సంస్థ సిబ్బందితో పాటు ఏపీ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ తరుపున సిబ్బంది హాజరవుతారు. ఆయా తేదీల్లో



ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరాలు నిర్వహిస్తారు. అభ్యర్థులు తమకు అనుకూలంగా ఉన్న ఏదైనా శిబిరానికి హాజరు కావచ్చు.

శిక్షణ వివరాలు

అంధులకు

కంప్యూటర్ , ఇంటర్ నెట్– జాస్ సహాయంతో కంప్యూటర్ టైపింగ్– టైపింగ్ సాఫ్ట్‌వేర్ సాయంతో బ్యాంకింగ్, రైల్వేస్ కాంపిటేటివ్ పరీక్షలకు కోచింగ్, స్పోకెన్ ఇంగ్లిష్ స్కిల్స్, ఆండ్రాయిడ్ అప్లికేషన్స్‌పై శిక్షణ ఇవ్వడంతో పాటు పూర్తి డిజిటల్ మెటీరియల్ అందజేస్తారు.

శారీరక వైకల్యం ఉన్నవారికి, బధిరులకు

బ్యుటీషియన్ కోర్సులు (స్త్రీలకు మాత్రమే), బీసీఓ, కంప్యూటర్ అసిస్టెంట్, డీటీపీ, రిటైల్, హోటల్ మేనేజ్‌మెంట్, స్పోకెన్ ఇంగ్లిష్ స్కిల్స్, టైపింగ్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌లో 2 నెలల పాటు శిక్షణ ఇస్తారు.

అర్హతలు

- 10వ తరగతి పాస్/ ఫెయిల్, ఆపైన చదువుకున్న వారు
- 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు వారై ఉండాలి
- 40 శాతం తగ్గకుండా వికలాంగత్వం ఉన్నట్టు ధ్రువీకరణ పత్రం
- విద్యార్హత సర్టిఫికెట్, ఆధార్ కార్డు, వికలాంగుల ధ్రువీకరణ సర్టిఫికెట్ జిరాక్స్‌లతో పాటు 2 పాస్ పోర్టు సైజు ఫోటోలు దరఖాస్తుకు జత పర్చాలి.

మరిన్ని వివరాలకు ల్యాండ్ లైన్ నంబర్ 08812–234146 సంప్రదించవచ్చు.

శిబిరాలు నిర్వహించే ప్రదేశం

తేదీ	ప్రదేశం
19	మునిసిపల్ కార్యాలయం, ఏలూరు
22	మునిసిపల్ కార్యాలయం, తాడేపల్లిగూడెం
23	మునిసిపల్ కార్యాలయం, కొవ్వూరు
26	మునిసిపల్ కార్యాలయం, భీమవరం

ఏలూరు వాతావరణం

గరిష్టం : 29.4 | కనిష్టం : 24.7

నేడు : చిరు జల్లులు పడే అవకాశం. గాలులు వీయవచ్చు. ఉదయం ఓ మోస్తరు వేడి. ఆకాశం పాక్షికంగా మేఘావృతం.
గరిష్టం 31 డి.సె. కనిష్టం 25 డి.సె.

రేపు : పిల్ల గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతం. ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం. పగలు వేడిగా ఉంటుంది.
గరిష్టం 31 డి.సె. కనిష్టం 25 డి.సె.

సోమవారం : రోజంతా ఉక్కపోతతో కూడిన వాతావరణం. ఆకాశం పాక్షికంగా మేఘావృతం. పగలు, రాత్రి వేడిగా ఉంటుంది.
గరిష్టం 32 డి.సె. కనిష్టం 26 డి.సె.

తిరుమల సమాచారం



తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

రైల్వే సమాచారం

నిడదవోలు స్టేషన్

విశాఖపట్టణం వైపు..

నంబర్	పేరు	సమయం	నంబర్	పేరు	సమయం
12728	గోదావరి	00.58	13352	బొకారో	09.18
57229	ఎంటీఎం విశాఖ	01.50	57225	విజయవాడ–విశాఖ	11.24
57264	నరసాపూర్	01.50	17239	సింహాద్రి	12.35
17016	విశాఖ	02.32	11019	కోణార్క్	16.00
17209	శేషాద్రి	04.42	57321	భీమవరం–రాజమండ్రి	16.07
12738	గౌతమి	04.58	17205	సీసీటి మన్‌మాడ్	17.18
17643	సర్కార్	06.50	57257	తిరుపతి–కాకినాడ	17.20
12718	రత్నాచల్	07.41	18646	ఈస్ట్ కోస్ట్	18.36
67300	విజయవాడ–రాజమండ్రి	08.00	57231	విజయవాడ–కాకినాడ	19.47
12840	హౌరా	08.23	67261	విజయవాడ–రాజమండ్రి	21.07
18464	ప్రశాంతి	08.35	77241	భీమవరం–రాజమండ్రి	22.15
12862	దక్షిణ్ లింక్	08.43	17480	తిరుపతి–పూరి	23.09
77237	భీమవరం–రాజమండ్రి	09.00	17482	తిరుపతి– ఎస్ఎస్‌పి	23.09
			57271	రాయ్‌గఢ్	23.55

విజయవాడ వైపు..

నంబర్	పేరు	సమయం			
11020	కోణార్క్	02.16	57226	విశాఖ–విజయవాడ	14.17
57276	పీజీడీఎ–విజయవాడ	03.00	12717	రత్నాచల్	16.02
67262	రాజమండ్రి– విజయవాడ	04.23	18463	ప్రశాంతి	16.40
57232	కాకినాడ–విజయవాడ	06.49	17488	తిరుమల ఎక్స్‌ప్రెస్	17.41
17206	కాకినాడ– సీసీటి మన్మాడ్	07.40	67299	రాజమండ్రి–విజయవాడ	17.56
18645	ఈస్ట్‌కోస్ట్	08.37	12839	హౌరా–చెన్నై	17.58
57258	తిరుపతి పాసింజర్	09.57	12861	లింక్ ఎక్స్‌ప్రెస్	18.42
17240	సింహాద్రి	11.07	12727	గోదావరి	21.00
13351	డిహెచ్ఎన్ అలెప్పీ	13.20	12737	గౌతమి	22.07

భీమవరం వైపు..

నంబర్	పేరు	సమయం			
55230	విశాఖ–మచిలీపట్నం	00.45	17242	లింక్ ఎక్స్‌ప్రెస్	12.30
57265	విశాఖ– నర్సపూర్	00.45	77238	రాజమండ్రి– భీమవరం	13.07
17479	పూరి – తిరుపతి	04.00	17644	సర్కార్ ఎక్స్‌ప్రెస్	16.25
17481	బీఎస్‌పి తిరుపతి	04.00	77240	నిడదవోలు–భీమవరం	18.25
77242	రాజమండ్రి– భీమవరం	05.20	17210	శేషాద్రి	19.11
77266	నిడదవోలు–భీమవరం	07.30	17015	విశాఖ ఎక్స్‌ప్రెస్	20.34
57322	రాజమండ్రి–నరసాపురం	08.52	77244	నిడదవోలు–భీమవరం	21.45

బుల్లితెర


www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యూక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్




హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 డేరింగ్‌బాజ్ 2

బులియన్ నరసాపురం

24 క్యారెట్ల బంగారం
10 గ్రాముల ధర రూ.29,670

22 క్యారెట్ల బంగారం
10 గ్రాముల ధర రూ.27,740

వెండి కిలో ధర రూ.39,530

కొబ్బరి ధరలు పాలకొల్లు



పాత కాయ
(వెయ్యింటికి) రూ. 9,800

కొత్త కాయ
(వెయ్యింటికి) రూ. 9,000

రిపోర్టర్ల ఫోన్ నంబర్లు : ఆచంట - జేఎం మోహన్, 97053 46806, పెనుగొండ - జి. శ్రీనివాసరావు, 97054 01918, పెనుమంట్ర - ఎస్. జయ రామకృష్ణ, 99081 63555, పోడూరు - బి.చిట్టిబాబు, 73309 35849



విద్యాశాఖ తీరుపై ఎంపీటీసీ సభ్యుల ధ్వజం

పెనుగొండ మండల పరిషత్ సమావేశం

పెనుగొండ : ప్రభుత్వ విద్యపై ప్రచార ఆర్భాటమేకానీ క్షేత్ర స్థాయిలో అమలు దారుణంగా ఉందని, దీనికి కారణం ప్రభుత్వ వైఫల్యమో.. అధికారుల వైఫల్యమో తేల్చి చెప్పాలంటూ ఎంపీటీసీ సభ్యులు విద్యాశాఖను ఉతికారేశారు. పెనుగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పల్లి జూలీ సురేఖ అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశం ప్రారంభం నుంచి వేడిగా సాగింది. ముఖ్యంగా విద్యా శాఖాధికారిపై ఎంపీటీసీ సభ్యులు మాటల దాడి చేశారు. పాఠశాలలు ప్రారంభించి రెండు నెలలు దాటుతున్నా నేటివరకూ పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందలేదని, సదుపాయాల కల్పనలోనూ నిర్లక్ష్యం తాండవిస్తోందని విరుచుకుపడ్డారు. వేసవిలో బడిబాట అంటూ ఆర్భాటంగా ర్యాలీలు నిర్వహించామని, ఇచ్చే కొద్దివాటికి ఆహోఓహో అంటూ ఆర్భాటం చేస్తున్నామంటూ విమర్శించారు. నేటివరకూ పూర్తిస్థాయిలో పుస్తకాలు, దుస్తులు రాకపోవడానికి కారణం విద్యాశాఖాధికారులు తీరా లేక ప్రభుత్వ తీరా సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆనంద లహరి కార్యక్రమంపై ఎవరికీ అవగాహనలేదని చెప్పారు. కొసమెరుపేమిటంటే ఆనందలహరిపై విద్యాశాఖాధికారి



ఆనందలహరి పథకంపై తనకూ సమాచారం లేదంటున్న పెనుగొండ ఎంపీడీఓ పద్మిని, పక్కన ఎంపీపీ జూలీసురేఖ

తనకూ సమాచారం ఇవ్వలేదని ఎంపీడీవో డీవీఎస్ పద్మిని ప్రకటించడం విస్మయానికి గురిచేసింది. మండలంలో విద్యాశాఖాధికారుల తీరు బాగోలేదంటూ విమర్శించారు.

ఎంఈవో మిరియాల కృష్ణారావు సమాధానమిస్తూ ఒక జత యూనిఫాం ఇప్పటికే పంపిణీ చేశామని, రెండో జత త్వరలోనే వస్తుందన్నారు. ఇంకా జాప్యమైతే ఏలూరు వెళ్లి తాను మోటివేషన్ చేస్తానని చెప్పారు. ఆనందలహరి కార్యక్రమం ఇటీవలే ప్రకటించారని, దానిపై అవగాహన సదస్సు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.

జెడ్పీటీసీ వెర్సెస్ పెనుగొండ సర్పంచ్

సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు రొంగల రవికుమార్, పెనుగొండ సర్పంచ్ యాదాల ఆశాజ్యోతీ మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం చోటుచేసుకుంది. పెనుగొండ మార్కెట్ అభివృద్ధి పనులపై ఇద్దరూ పరస్పరం ఆరోపణలు గుప్పించుకున్నారు. మార్కెట్ అభివృద్ధి పనులు జరగనివ్వకుండా జెడ్పీటీసీ అడ్డుపడ్డారంటూ సర్పంచ్ ఆరోపించారు. తాను ఎటువంటి ఫిర్యాదు చేయలేదని ఆయన సమాధానం చెప్పారు. వార్డు సభ్యులు మార్కెట్ అభివృద్ధిపై ఎటువంటి సమాచారం తమకు ఇవ్వలేదని, తీర్మానం సైతం ఆమోదించలేదని చెప్పడం వలనే ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించానన్నారు. అభివృద్ధికి అందరితోనూ కలిసి వెళ్లడమే తమ నైజమని, పంచాయతీ నుంచి తీర్మానాలు రాకపోవడం వలనే అభివృద్ధి కుంటుపడుతోందన్నారు. అయితే, పంచాయతీ సమావేశాలు జరగనివ్వకుండా డిసెంట్‌లతో అడ్డుపడుతున్నారంటూ సర్పంచ్ తెలిపారు. చివరకు ఒకరికి ఒకరు సహకరించుకోవాలంటూ ముక్తాయింపు ఇచ్చారు.

అలంకారప్రాయంగా సమావేశాలు

మండల పరిషత్ సమావేశాలు అలంకారప్రాయంగా ఉంటున్నాయని ఎంపీటీసీలు ఆరోపించారు. చాలా మంది అధికారులు సమావేశాలకు రావడం లేదని, సమావేశం దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను అధికారులు సమావేశం తరువాత వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సమావేశంలోనూ అవే సమస్యలు ప్రస్తావించాల్సి వస్తోందన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సమస్యల ఏకరువు

మండలంలో లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని, పెనుగొండలో డ్రెయినేజీ సమస్యకు మోక్షం కల్పించాలని, పంట కాలువల్లోకి మురుగు డ్రెయిన్లు కలవకుండా చర్యలు తీసుకోవాలని, అంగన్‌వాడీ భవన నిర్మాణాలు పూర్తి చేయాలని, గురుకుల పాఠశాల వద్ద డ్రెయినేజీకి మోక్షం కల్పించాలని, వసతి గృహాలకు పంచాయతీ ట్యాప్‌లు ఏర్పాటు చేయాలని, దొంగరావిపాలెం బాపినీడు కాలనీలో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని, సిద్ధాంతం పాఠశాలలో సమస్యలకు పరిష్కారం చూపాలని, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో గ్యాస్ సమస్యలు తీర్చాలని ఎంపీటీసీ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. తహసీల్దారు బొడ్డు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఛీకట్ల భారతి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం



పద్మనాభుని చెరువులో అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

ఆచంట : రాష్ట్ర మంత్రి ఆదినారాయణ రెడ్డి దళితులను కించపరుస్తూ మాట్లాడటం సిగ్గుచేటని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర సీతారామ్ అన్నారు. శుక్రవారం శేషమ్మచెరువు పంచాయతీ పద్మనాభుని చెరువులోని అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. తక్షణమే ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, దళితులకు ఆయన క్షమాపణ చెప్పాలని, ఆయనను మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వైట్ల కిషోర్‌కుమార్, ఊడి జోసెఫ్‌కుమార్, గుంపుల సుధాకర్, ఇంజేటి సునీల్, రంపం సురేష్ పాల్గొన్నారు.

అదుపుతప్పిన స్కూల్ బస్సు.. విద్యార్థులు క్షేమం



ఎ.వేమవరం వద్ద అదుపుతప్పిన స్కూల్ బస్సు

ఆచంట : విద్యార్థులను పాఠశాలకు తీసుకెళుతున్న బస్సు అదుపు తప్పింది. పాలకొల్లు చైతన్య స్కూలుకు చెందిన బస్సు శుక్రవారం ఉదయం సుమారు 35 మంది విద్యార్థులతో పాలకొల్లు బయలుదేరింది. ఎ.వేమవరం సమీపంలోకి వచ్చే సరికి బస్సు అదుపుతప్పి రోడ్డు పక్క పంటబోదె అంచుల వరకూ వెళ్లి ఆగిపోయింది. ఘటనా స్థలం వద్ద విద్యుత్ స్తంభం కూడా ఉంది. స్తంభాన్ని బస్సు ఢీకొని ఉంటే పెను ప్రమాదం సంభవించి ఉండేది. బస్సు ఆగిపోవడంతో అందరూ క్షేమంగా బయటపడ్డారు. డ్రైవర్ స్కూలు యాజమాన్యానికి సమాచారం ఇవ్వడంతో విద్యార్థులను మరో బస్సులో స్కూలుకు తరలించారు.

ఇళ్ల నిర్మాణాలకు అర్హుల గుర్తింపు

పెనుగొండ : ఇటీవల నిర్వహించిన సాధికార సర్వే ఆధారంగా సొంతింటి నిర్మాణానికి అర్హులైన లబ్ధిదారులను గుర్తించారు. పెనుగొండ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో అర్హులు, అనర్హులు జాబితాపై చర్చ నిర్వహించారు. అభ్యంతరాలను స్వీకరించారు. సర్పంచ్ యాదాల ఆశాజ్యోతి, తహసీల్దారు బొడ్డు శ్రీనివాసరావు, కార్యదర్శి జీవీవీ సత్యనారాయణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పాదయాత్రకు అనుమతివ్వాలని కాపుల ప్రదర్శన



పెనుమంచిలిలో కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించిన కాపులు

ఆచంట : కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరుతూ గురువారం రాత్రి పెనుమంచిలిలో కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు కాపులను బీసీ జాబితాలో చేరుస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి మూడేళ్లు గడిచినా అమలు చేయడం లేదని కాపు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు గణేశుల నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీ అమలు కోరుతూ ముద్రగడ పాదయాత్రకు దిగితే ప్రభుత్వం అనుమతులు లేవంటూ నిలుపుదల చేయడం దారుణమని, ఇది కాపులను అణగదొక్కడమేనని అన్నారు. తక్షణమే ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని, ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాపు సంఘం నాయకులు గణేశుల పెద్దిరాజు, చామన గాంధి, దేవిరెడ్డి ఆంజనేయులు, దేవిరెడ్డి రాంబాబు పాల్గొన్నారు.

ఎలుకల బొరియలు మూసివేత



ఆచంటలో ఎలుకల బొరియలు మూయిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

ఆచంట : సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయశాఖ సిబ్బంది శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులను చైతన్యపరిచి పొలాల్లోని ఎలుకల బొరియలను మూసి వేయించారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఎలుకల మందు ఉచితంగా పంపిణీ చేయనున్నామని రైతులు సద్వినియోగం చేసుకుని ఎలుకలను నిర్మూలించాలని కోరారు. తెరుచుకున్న బొరియలలో విషపు ఎరను ఉంచాలన్నారు. రైతులు సామూహికంగా ఎలుకల నిర్మూలన చేపడితేనే వాటి బారినుంచి పంటలను కాపాడుకోవచ్చని మండల వ్యవసాయాధికారి కె.సంజయ్‌కుమార్ తెలిపారు. ఆచంటలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బీరా తిరుపతమ్మ, ఎంపీటీసీలు దేవిరెడ్డి ఆంజనేయులు, కారెం నాగమణి, ఏఈవోలు బి.నాగరాజు, ఆర్.అరుణకుమారి వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

BIRTHDAY GREETINGS



BIRTHDAY GREETINGS





Education

■డైరెక్ట్‌:10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్-2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-597391]

■A.U. ద్వారా B.A.,/B.Com.,/B.Sc.,(All) వన్ సిట్టింగ్ (Disc.). ఏ విద్యార్హత లేకుండా B.A/ B.Com / B.Sc ఎంట్రన్స్. 100% పాస్ గ్యారంటీ కోచింగ్ అండ్ గైడెన్స్. M.A./M.Com/M.Sc (All) & MBA డైరెక్ట్ 10th & ఇంటర్ వన్‌సిట్టింగ్. గత 27సం॥లుగా 100% ఫలితాలు. మోడ్రన్, తాడేపల్లిగూడెం. : 98482 28758, 83097 36046. [P-26]

Real Estate

■మామిడితోట అమ్మబడును. (సెంటు 1.5 L) నరసాపురం నుండి 6 కి.మి, చినసారవ గ్రామంలో తారురోడ్డుకు ఆనుకొని 40 సెంట్లు మామిడి తోట అమ్మకమునకు కలదు.సెల్ : 9133658554. [P-872687]

PLOT FOR SALE

■విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 96403 08635 [B-431]

■APరాజధానిలో,SRM, VIT యూనివర్శిటీలకు చేరువలో CRDA అప్రూవల్ 114 ఎకరాల గేటెడ్ కమ్యూనిటి శ్రీ సిటి లే-అవుట్‌లో లోన్ సౌకర్యంతో విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్‌పై 09490450177 [G-316]

HOUSE FOR SALE

■ 26 లక్షల నుండి 45 లక్షల వరకు గల 2 బెడ్ రూమ్స్ ఇండిపెండెంట్ బిల్డింగ్స్ ఏలూరులో అమ్మకానికి కలవు. సంప్ర: 9347532044, 9908610539. [HA-2342]



Services

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులో, ప్రైవేట్ సంస్థలో తాకట్టులో ఉన్నటువంటి బంగారాన్ని విడిపించి అధిక రేటుకు కొనబడును. స్పాట్ క్యాష్, నో చార్జీస్ సంప్రదించండి : 87906 24566. [P-856312]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6185]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 99088 18688 [B-513]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0059]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 70366 81069. [B-609466]

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595428]

AYURVEDIC

■దాంపత్య సమస్యా?వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! మా ఆ యుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కి ప్రత్యేకం. 8885808066. [H-693384]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-14246]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సింది గా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Wanted

■ పవన్ భార్గవ్‌హోండా గణపవరం షోరుమ్ నందు పనిచేయుటకు సేల్స్‌స్టాఫ్ (Male) కావలెను సంప్ర ✆ 8886677787. [P- 82]

■ తాడేపల్లిగూడెంలో ప్రముఖ ఎలక్ట్రికల్ కంపెనీలో సూపర్‌వైజర్స్ గాపనిచేయుటకు 10th మరియు ఇంటర్ చదివిన యువకులు కావలెను. సంప్ర॥9493396646,8639621663. [P- 869046]

■ప్రైవేట్ బ్యాంకులలో మరియు ప్రముఖ ఆర్థిక సంస్థలో, ఫైనాన్స్ సెక్టార్‌లో ఉద్యోగ అవకాశములు కలవు. వయస్సు:18-35 సం॥లు. అర్హత : ఇంటర్ to పి.జి. సెల్: 91541 47858 [R-34]

■ ప్రముఖ DS-Max కం॥లో (15,000 - 20,000) 180 మంది యువకులు వెంటనే నియామకం. అ: MBA, MCA, P.G, డిగ్రీ, Dip, ITI, ఇంటర్, 10th. వ: 26 సం॥లోపు. ✆ 73962 84477, 0891- 6569111 [V- 354]

■1st Step Show Room భీమవరం నందు పని చేయుటకు సేల్స్‌బాయ్స్, సేల్స్‌గాల్స్ కావలెను. P.P.రోడ్డు, భీమవరం. సంప్ర॥ 80085 94094 [G-114]

■ రైల్వే, ఆర్మీ, నేవీ, ఎర్‌ఫోర్స్, CRPF, BSF, సివిల్, APSP, ITBP కై స్త్రీ/పు, శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ, ఫ్రీరూం, బో॥, జిమ్, వెంటనే ఫోన్ చే॥ తేజ అకాడమి. 9704544197 [W-596567]

■ పాలకొల్లు ప్రముఖ స్వీట్స్ & బేకరిలో పనిచేయుటకు సేల్స్ బాయ్స్/గర్ల్స్ మరియు స్వీపర్స్ కావలెను. జీతం: 7000/6000/5000. Cont: 9849429691, 9059629691 [C-617231]

■ Direct Job for Freshers earn good income with Free accomm. Age : 18-28, Qly : Inter, or Any Degree/ Diploma ✆ 90528 88847 [B-0058]

■ ప్రముఖ YMC సంస్థలో పర్మినెంటుగా పని చేయుటకు 18 సం॥నిండిన యువకులకు ఉచిత శిక్షణ. అ॥ 10-డిగ్రీ P/F, జీ: శిక్షణలో 6000-8000 ఫ్రీరూం, తర్వాత 16000/- నోఫీజు ✆ 7093886898. [T-863179]

■ జంగారెడ్డిగూడెంలో శ్రీరామచంద్ర విద్యాసంస్థల నందు పనిచేయుటకు అనుభజ్ఞులైన English, Maths, Social Studies సబ్జెక్టులను బోధించుటకు హైస్కూలు టీచర్స్ కావలెను మరియు PET, Male వార్డెన్‌లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కలెక్షన్ క్లర్క్‌లు కావలెను. ఇంటర్వ్యూ తేది: 22-08-17 నుండి 31-08-17 వరకు సమయం:9.00 గం॥నుండి. 97035 19056, 94942 67628. [P- 872836]

■గుంటూరులోని ప్రముఖ కాలేజి నందు పని చేయుటకు Male Asst Hostel incharges కావలెను. Salary మరియు Food And Accomidation కల్పించబడును. Tempara resగా 6 Months work చేయుటకు interest ఉన్నవాళ్ళు కూడా సంప్రదించగలరు. Cell: 9494915576. Call Between: 9AM to 6PM [G-863]

హస్త కళా ప్రదర్శన ప్రారంభం



హస్తకళా వస్తువులు- చేనేత ప్రదర్శనను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న పాలి ప్రసాద్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట):

ఏలూరులో శిల్పారామం ఏర్పాటు చేయడానికి నిధులు సిద్ధంగా ఉన్నాయని, అయితే అందుకు అవసరమైన స్థలం కోసం చూస్తున్నామని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పాలి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో లేపాక్షి, ఆంధ్ర ప్రదేశ్ హస్తకళల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హస్తకళా వస్తువులు, చేనేత ప్రదర్శనను పాలి ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మేరకు జిల్లా కలెక్టర్‌ను స్థలం కేటాయించాలని కోరామని, స్థానిక టీటీడీ కల్యాణ మండపం పక్కన ఖాళీగా ఉన్న అటవీ శాఖ స్థలాన్ని సూచించామని చెప్పారు. దీనిపై కలెక్టర్ నిర్ణయం కోసం వేచి చూస్తున్నామన్నారు. చేనేత, హస్తకళ వస్తువులను కొనుగోలు చేసి హస్తకళాకారుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. హస్తకళల అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. హస్తకళాకారుల అభివృద్ధి కోసం ఇలాంటి ప్రదర్శనలు దేశవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఈ ప్రదర్శన శుక్రవారం నుంచి సెప్టెంబరు 3 వరకు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటుందన్నారు. సుమారు 70 మంది హస్తకళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొంటారని తెలిపారు. పోచంపల్లి, గద్వాల్, వెంకటగిరి జరీచీరలు, మంగళగిరి, గుంటూరు, చీరాల సిల్క్ కాటన్ చీరలు, చందేరి పాటూరి చీరలు, కాటన్ ప్రింటెడ్ చీరలు, టస్సార్ సిల్క్ చీరలు, మెటీరియల్స్, పోచంపల్లి, కలంకారీ, జైపూర్ చేనేత దుప్పట్లు, కర్టెన్లు, ఏటికొప్పాక బొమ్మలు, బ్లాక్‌మెటల్, ఇత్తడి వస్తువులు, నారపీచు వస్తువులు, లెదర్ వస్తువులు విక్రయాలకు సిద్ధంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో నగరపాలక విప్ గూడవల్లి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఉప్పాల జగదీష్‌బాబు, గుంటూరు లేపాక్షి హ్యాండీక్రాఫ్ట్ ఎంపోరియం మేనేజర్ జి.సుబ్బారావు పాల్గొన్నారు.

థియేటర్లు భద్రమేనా?

• నిబంధనలు గాలికి.. • ఆందోళనలో ప్రేక్షకులు

తాడేపల్లిగూడెం :

ప్రేక్షకుడికి వినోదాన్ని పంచే సినిమా థియేటర్లలో అనుకోని ప్రమాదం జరిగితే ఏంటి పరిస్థితి? అసలు జిల్లాలో ఉన్న 91 సినిమా థియేటర్లు భద్రమేనా. అనే అనుమానాలు ప్రేక్షకులను పట్టి పీడిస్తోంది. ఇటీవల చీరాలలో ప్రారంభం కాకుండానే సురేష్‌మహాల్ అగ్నికి ఆహూతైన ఘటన నేపథ్యంలో ఈ భయం మరింత పెరిగింది. ఎన్ని షోలు వేసి సొమ్ములు చేసుకున్నామనే క్రమంలో థియేటర్ల యజమానులు, ఎగ్జిబిటర్స్ నిబంధనలకు నీళ్లొదిలేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

నిబంధనలు తూచ్

డిజిటల్ సినిమాలకు ముందు రీల్ సినిమాలు నడిచే సమయంలో ప్రాజెక్టర్ ఆపరేటర్ లైసెన్సు కలిగిన వ్యక్తా, కాదా? సినిమాకు వాడే కార్బన్‌లు మంచివా కాదా? అనే విషయాలను పరిశీలించేవారు. థియేటర్‌కు 12 మార్గాలు ఉన్నాయా లేదా? ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే మంటలు అదుపుచేయడానికి పరికరాలు ఉన్నాయా లేదా అనే విషయాలను క్షుణ్ణంగా అధికారులు తనిఖీ చేసేవారు. థియేటర్ యాజమాన్యాలు ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొనేవి. రానురాను ఆదరణ తగ్గడంతో థియేటర్లు యజమానుల చేతిల్లో నుంచి ఎగ్జిబిటర్ల చేతుల్లోకి వెళ్లాయి. దీంతో సౌకర్యాలు చూసే విషయంలో సినీ యజమానుల పాత్ర పరిమితంగా మారింది. దీంతో సినిమా హాళ్లలో సౌకర్యాలు పొదుపుగా మారాయి.

ఏం జాగ్రత్తలు తీసుకోవాలి

సినిమా హాళ్లలో సీట్ల సంఖ్య ఆధారంగా సౌకర్యాలు ఉండాలి. హాల్‌లో 240 సీట్లు ఉంటే థియేటర్‌కు రెండు వైపులా ఆరు డోర్‌లు ఉండాలి. సీటు నుంచి గేటు వరకు ఎటు నుంచి చూసినా 15 మీటర్ల దూరంలో ద్వారం అందుబాటులో ఉండాలి. ఫైర్ సిలిండర్లుగా పిలిచే ఫైర్ ఎక్సి టంగ్విషర్లు ఉండాలి. థియేటర్ నిర్మాణంలో సెట్ బ్యాక్ ఉండాలి. వాటర్ పైప్‌లైను సరిగా ఉండాలి. నాణ్యత కలిగిన ఎలక్ట్రిక్ ఎక్విప్‌మెంటు వాడాలి. సర్టిఫైడ్ పర్సన్ వీటిని పర్యవేక్షిస్తుండాలి. అగ్నిమాపక సిబ్బంది ఏడాదికి ఒకసారి థియేటర్‌ను పర్యవేక్షించి అన్ని ఏర్పాట్లు సరిగా ఉన్నాయో లేదో చూడాలి. ప్రతి మూడు నెలలకు ఒకసారి థియేటర్ యాజమాన్యం ఈ సౌకర్యాలు చూసుకోవాలి. ఏదైనా ఇబ్బంది ఉంటే సరిచేసుకోవాలి. ఫైర్ సర్టిఫికెట్ ఉండాలి. అగ్నిమాపక శాఖ నుంచి ఎన్‌ఓసీ(నో అబ్జక్షన్ సర్టిఫికెట్) తీసుకోవాలి.



ప్రమాదాలు ఎందుకు సంభవిస్తున్నాయి

థియేటర్లకు హంగులు సమకూర్చే విషయంలో నాణ్యత కలిగిన వస్తువులు వినియోగించడంలేదు. చైనా నుంచి దిగుమతి చేసుకున్న ఉత్పత్తులను వినియోగిస్తున్నారు. ఇలాంటి తరహా వస్తువులు మెరవడానికి పెట్రోలియం ప్రొడక్టుల పూత పెడుతున్నారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు, వెంటనే మంటలు వ్యాప్తి చెందడానికి ఇలాంటి ఉపకరణాలు దోహదం చేస్తున్నాయి.

గూడెంలో థియేటర్లకు ఎన్‌ఓసీ ఉంది

తాడేపల్లిగూడెం పట్టణంలో ఉన్న ఏడు థియేటర్లకు తమ శాఖ నుంచి ఎన్‌ఓసీ ఉందని తాడేపల్లిగూడెం అగ్నిమాపకదళాధికారి వి.సుబ్బారావు తెలిపారు. ఏడాదికి ఒకసారి థియేటర్లను తనిఖీ చేసి సర్టిఫికెట్ ఇస్తున్నామని చెప్పారు. మూడు నెలలకు ఒకసారి అగ్నిమాపక సిబ్బంది ద్వారా తర్ఫీదు పొందిన వ్యక్తితో థియేటర్‌ను పర్యవేక్షించేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. జాగ్రత్తలు తప్పనిసరి అన్నారు.

విజయవాడ-విశాఖ మధ్య మూడో రైల్వేలైన్

- రైల్వేశాఖ ఆమోదం కోసం నిరీక్షణ
- దక్షిణ మధ్య రైల్వే జోన్ డీఆర్‌ఎం ధనుంజయ్



కొవ్వూరు రైల్వేస్టేషన్‌ను పరిశీలిస్తున్న డీఆర్‌ఎం ధనుంజయ్

కొవ్వూరు : విజయవాడ–విశాఖపట్నం మధ్య మూడో లైన్ ప్రతిపాదనలో ఉందని, రైల్వే శాఖ ఆమోదం తెలిపితే నూతన లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ రీజనల్ మేనేజర్ ఆర్.ధనుజయ్ వెల్లడించారు. శుక్రవారం కొవ్వూరు రైల్వేస్టేషన్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. గోదావరి ఆర్చ్‌బ్రిడ్జిపై మూడో రైల్వేలైన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉందన్నారు. జిల్లాలో నిడదవోలు–నరసాపురం డబ్లింగ్‌లైన్ పనులు దశలవారీగా 2020–21 నాటికి పూర్తి చేయనున్నట్టు ప్రకటించారు. కొవ్వూరు–భద్రాచలం రైల్వే లైన్ పనులు తెలంగాణ ప్రాంతంలో ప్రారంభమైనట్టు తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఈ లైన్ నిర్మాణానికి కొంతమేరకు సహకారం అందిస్తోందన్నారు. కొవ్వూరులో రైల్వేస్టేషన్ నూతన భవనాల నిర్మాణం ప్రతిపాదన ఉందన్నారు. ఇంకా సిబ్బంది కొరత తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా పరిష్కారానికి పలు సూచనలు చేశారు. సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ షిఫాలీ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

మూత్రపిండాల వ్యాధులను తొలిదశలోనే గుర్తించాలి

నరసాపురం : మూత్రపిండాల వ్యాధులను తొలి దశలోనే గుర్తించాలని ఐడీఈఈఎక్స్ ఫార్మాస్యూటికల్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ యర్రమిల్లి సూర్యనారాయణమూర్తి సూచించారు. వైఎన్ కళాశాల పూర్వ విద్యార్థి అయిన డాక్టర్ మూర్తి శుక్రవారం కళాశాలలో నిర్వహించిన అతిథి ఉపన్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. 'మూత్రపిండాల పనితీరులో అనుసరించాల్సిన నూతన ఆవిష్కరణలు' అనే అంశంపై ప్రసంగించారు. ప్రస్తుతం మూత్రపిండాల వ్యాధులు మనదేశంలో పెరిగాయన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఈ వ్యాధిగ్రస్తుల సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. తగిన వ్యాయమం లేకపోవడం, బీపీ, సుగర్‌లాంటి వ్యాధులు పెరగడం వల్ల కిడ్నీ వ్యాధులు కూడా పెరుగుతున్నాయని అన్నారు. కళాశాల జీబీ మెంబర్లు కానూరి స్వామినాయుడు, పోలిశెట్టి రఘురామ్, కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు పీఎస్ఎన్‌హెచ్ రామచంద్రరావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్లు ఖరారు

ఫుట్‌బాల్, సపక్‌తక్రా, క్రికెట్, టేబుల్‌టెన్నిస్‌కు ఎంపిక

దేవరపల్లి : రాష్ట్రస్థాయి అండర్–19 స్కూల్ గేమ్స్ పోటీలకు జిల్లా జట్లు ఎంపిక చేశారు. దేవరపల్లి ఆనంద్ ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో స్థానిక అంబటి సత్యనారాయణరావు జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో శుక్రవారం ఫుట్‌బాల్, సపక్‌తక్రా, క్రికెట్, టేబుల్ టెన్నిస్ జిల్లా జట్ల ఎంపిక నిర్వహించారు. బాలబాలికల విభాగంలో ఎంపికలు జరిగాయి. గేమ్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎ.ఐజక్, జిల్లా పీడీల అసోసియేషన్ కార్యదర్శి ఎం.రామారావు, పీడీ కేవీడీవీ ప్రసాద్, కళాశాల ఏఓ డి.ఆనందప్రసాద్ పోటీలను పర్యవేక్షించారు.



రాష్ట్రస్థాయి మహిళా క్రికెట్ పోటీలకు ఎంపికైన జిల్లా జట్టు

ఫుట్‌బాల్ బాలుర విభాగం : జి.చందు, పి.చంటిబాబు, కె.నాగసాయిబాబు, కె.నరేంద్ర, పి.వంశీకేశవ, ఎ.సుజయ్‌బాబు, ఎ.సత్యసాయిబాబా, కె.వెంకటేశ్, ఎ.ఉదయ్‌కుమార్, పి.వంశీకృష్ణ, యు.ఆకాష్, పి.అశోక్‌కుమార్, ఎస్.చందు, టి.సతీష్, ఎ.పండు, డి.గణేష్, జి.సత్యకృష్ణ, వి.దుర్గాప్రసాద్, పి.భీమేశ్వర్, పి.సాయికుమార్, ఎం.దుర్గాభాస్కర్, ఎం.నరసింహ, బి.సాయిరాం, కె.దుర్గాప్రసాద్ ఎంపికయ్యారు.

టేబుల్‌టెన్నిస్ బాలుర విభాగం : ఆర్.అరుణ్, ఎం.నరేంద్ర, ఎం.సందీప్, ఆర్.సునీల్, జె.ఎన్.వి. సాయి, ఎం.నరేష్‌బోస్, ఎల్.రామకృష్ణ, ఆర్.దినేష్‌కుమార్ ఎంపికయ్యారు.

ఫుట్‌బాల్ బాలికల విభాగం : పి.పద్మజ, ఇ.వెంకటలక్ష్మి, పి.చంద్రకళ, జి.నిర్మల, జె.నిసీఅంజేలిన్, ఎ.లక్ష్మి, ఎస్.రామకృష్ణ, ఎం.నవ్య, జె.భూమిక, పి.వెంకట నరసమ్మ, వి.కుసుమ, వి.ఈశ్వరి, ఎం.ధర్మశ్రీ, ఎంపీఎస్ రమ్య, సీహెచ్ సుభద్ర ఎంపికయ్యారు.

సపక్‌తక్రా బాలుర విభాగం : సీహెచ్ సతీష్, కె.నాగశివ, ఎం.వి.వి.ఎస్.ఎన్. సాయి, ఎల్.గంగాపతి, కె.హరీష్ ఎంపికయ్యారు.

బాలికల విభాగం : ఇ.వెంకటలక్ష్మి, పి.చంద్రకళ, ఎన్.ప్రసన్నకుమారి, ఎం.నవ్య, జె.భూమిక ఎంపికయ్యారు.

మహిళా క్రికెట్ జట్టు : ఇ తేజస్వి, వి.సంధ్య, టి.సౌజన్య, టి.భవాని, ఎస్.మంజుల, ఒ.హేమలత, పి.పార్వతి, డి.దివ్య, ఎం.రేవతి, సీహెచ్ తులసి చాందిని, ఎం.సత్యశ్రీ, టి.పూజిత, బి.దీప్తి, టి.తులసి, పి.పద్మజ ఎంపికైనట్టు పీడీ కేవీడీవీ ప్రసాద్ తెలిపారు. నెల్లూరులో రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు, కర్నూలులో సపక్‌తక్రా పోటీలు, ఏలూరులో టేబుల్ టెన్నిస్ పోటీలు, నారాయణపురంలో మహిళా క్రికెట్ పోటీలు జరుగుతాయని ఆయన వివరించారు.

ఆటో మోటారు సైకిల్ ఢీ.. నలుగురికి గాయాలు

చాగల్లు : చాగల్లు –ఊనగట్ల రహదారిలో శుక్రవారం మోటర్ సైకిల్, ఆటో ఢీకొన్న ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. నిడదవోలు నుంచి పంగిడి వైపు వెళుతున్న ఆటో, ఎదురుగా వస్తున్న మోటర్ సైకిల్ ఢీ కొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఆటోలో ప్రయాణిస్తున్న బ్రాహ్మణగూడెంకు చెందిన వెంకటలక్ష్మికి తీవ్రగాయాలయ్యాయి. బైకుపై ఉన్న తూర్పుగోదావరి జిల్లా కడియంకు చెందిన పి.కృష్ణ, కుటుంబ సభ్యులకు స్వల్పగాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో క్షతగాత్రులను చాగల్లు పీహెచ్‌సీకి తరలించారు. వెంకటలక్ష్మిని రాజమండ్రిలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. వెంకటలక్ష్మి చాగల్లు స్వయం ఉపాధి రుణాల ఇంటర్వ్యూలకు వస్తుండగా ప్రమాదానికి గురైంది.

సో.. స్వీట్

- ఆదాయాన్నిస్తున్న తేనెటీగల పెంపకం
- ఆసక్తి చూపుతున్న రైతులు
- కేవీకేలో నేడు ప్రపంచ తేనెటీగల దినోత్సవం



తాడేపల్లిగూడెం : తేనెటీగల పెంపకం రైతులకు ఆదాయాల తీపిని పంచుతోంది. గిరిజన ఉప ప్రణాళిక కింద వీటి పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఉద్యానశాఖ ద్వారా తేనెటీగల పెంపకానికి 50 శాతం రాయితీతో పెట్టెలను అందిస్తున్నారు. శనివారం ప్రపంచ తేనెటీగల దినోత్సవం నేపథ్యంలో వీటి పెంపకం, స్థితిగతులపై ఈ ప్రత్యేక కథనం. రైతుకు ఆదాయం చేకూర్చడంతో పాటు అదనపు ఉపాధి కలగడానికి తేనెటీగల పెంపకం ఉపకరిస్తుంది. మొక్కలలో పరపరాగ సంపర్కం తేనెటీగల ద్వారా జరగడం వల్ల వ్యవసాయం, ఉద్యాన పంటలలో దిగుబడులు పెరిగినట్టు శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. జిల్లాలో గిరిజన ఉప ప్రణాళిక కింద ఆర్‌కెవీవై పథకంలో 300 మంది గిరిజనులకు జీలుగుమిల్లి, బుట్టాయగూడెం ప్రాంతంలో తేనె టీగల పెంపకంపై శిక్షణ ఇచ్చారు. గిరిధార ప్రొడ్యూసర్స్ సొసైటీ కింద వీరు ఏర్పాటై తేనెను తయారు చేస్తున్నారు. కిలో 300 రూపాయలకు విక్రయిస్తున్నారు. ఉద్యాన శాఖ ద్వారా వీటి పెంపకానికి ఒక్కొక్క రైతుకు ఎనిమిది బాక్సుల వంతున 50 శాతం రాయితీపై ఇస్తున్నారు.

తేనెటీగలను బాధ పెట్టకుండా..



తేనెటీగలను దులపక్కర్లేదు. వాటిగుడ్లను పాడు చేయనక్కర్లేకుండానే చక్కని తేనెను తీసుకోవచ్చు. పాత తేనె సేకరణ ప్రక్రియకు మెరుగులు దిద్దుతూ ఆస్ట్రేలియా దేశంలో ఫ్లో...హనీ యంత్రాలు తయారయ్యాయి. ఈ ప్రక్రియలో కూలీ ఈగలు, రాణి ఈగలను బాధపెట్టక్కర్లేకుండానే తేనెను తీసుకునే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఫ్లో హనీలో కింద అరలో తేనెను తయారు చేసే కూలీ ఈగలు ఉంటాయి. ఇవి ఇదే యంత్రంలో పైన అమర్చిన హనీ ఎక్స్‌ట్రాక్టర్‌లో తేనెను నింపుతాయి. తేనె ఆ అరలో నిండిన తర్వాత పైన మైనపు పూతలను కూలీ ఈగలే వేస్తాయి. పై అరలో తేనె నిండిన వెంటనే ఫ్లో హనీ యంత్రంలో ఉన్న ఇండికేటర్స్‌లో యంత్రంలో తేనె నిండినట్టుగా సంకేతాలు కనిపిస్తాయి. దీంతో పై అరలో ఉన్న మైనపు పూతతో కూడిన తెట్టును నెమ్మదిగా టచ్ చేస్తే ఆ యంత్రానికి అమర్చిన కుళాయి ద్వారా శుద్ధ తేనె వస్తుంది. తేనె సేకరణలో సాధారణ ప్రక్రియలో కూలీ ఈగలు పుప్పొడిని, మకరందాన్ని తీసుకొచ్చి తేనెటీగల బాక్స్‌లో గుడ్లను పెట్టి మైనపు తెట్టుగా తయారు చేస్తాయి. తేనె తయారైందని తెలిసిన తర్వాత పట్టుగూడుకున్న ఈగలను దులిపి మైనపు ముద్దలాంటి పట్టును ఎక్స్‌ట్రాక్టర్‌లో తిప్పితే గాని తేనె బయటకు రాదు. ఈ ప్రక్రియలో తేనె గుడ్లు పాడవ్వటంతో పాటు ఈగలు, పెద్ద సంఖ్యలో చనిపోయే ప్రమాదం ఉంటుంది. ఈ ప్రక్రియకు మెరుగులు దిద్ది ఫ్లో హనీని రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇది ఇలా ఉండగా స్థానిక వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞానకేంద్రంలో శనివారం ప్రపంచ తేనెటీగల దినోత్సవాన్ని జరపనున్నారు. డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ చిరంజీవి చౌదరి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.


నిర్మాణంలో ఉన్న ఆకివీడులోని భీమేశ్వరస్వామి ఆలయం

వందా.. రెండొందలా.. ఏకంగా 450 ఏళ్ల నాటి చరిత్ర ఆకివీడులోని మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి ఆలయం సొంతం. ఆ పురాతన ఆలయం కాలక్రమేణా జీర్ణోద్ధరణకు చేరడంతో ఆనాటి వైభవానికి దీటుగా పునర్నిర్మాణం సాగుతోంది. దేవాలయ గోడలు, ప్రహరీలపై సుమారు 300 దేవతామూర్తుల విగ్రహాలను శిల్పులు చెక్కుతుండడం విశేషం.

చరిత్రను చాటేలా పునరుజ్జీవం

- గత వైభవాన్ని తలపించేలా నిర్మాణం
- 450 ఏళ్ల చరిత్రను ప్రతిబింబించేలా ఏర్పాట్లు
- ఆకివీడు భీమేశ్వరస్వామి ఆలయ నిర్మాణం



ఆకివీడు :

ఆకివీడులోని మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి ఆలయాన్ని 450 ఏళ్ల క్రితం అప్పటి రాజులు నిర్మించారు. స్థానికంగా ఎంతో పేరొందిన ఈ ఆలయం కాలగర్భంలో కలిసిపోయింది. ఆలయం శిథిలావస్థకు చేరడంతో పునర్నిర్మాణం చేపట్టారు. రూ.1.50 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. ఆలయంపై 90కి పైగా విగ్రహాల్ని, స్తంభాలపై 100 విగ్రహాల్ని, ప్రహరీలపై మరో 100 విగ్రహాల్ని నిర్మించారు. వినాయకుడి అన్ని అవతారాలతో విగ్రహాల్ని తయారు చేశారు. ఆలయ ప్రాంగణంలోనూ, ఇతర ప్రాంతాల్లో ఏ దిక్కున ఏ దేవుడు ఉండాలనే విషయాన్ని తెలియజేస్తూ విగ్రహాల ఏర్పాటు జరిగింది. ఆలయ మండపంలో 12 రాసుల బొమ్మల్ని చెక్కించారు. ఆలయ ముఖ మండపం, గాలిగోపురం నిర్మించాల్సి ఉంది. అంతరాలయం, వినాయకుడు, పార్వతీదేవి ఆలయాలు కూడా అద్భుతంగా నిర్మించారు. ఆలయ ప్రాంగణాన్ని పాలరాతితో నిర్మించనున్నారు. వినాయకుడు, పార్వతీదేవి విగ్రహాల్ని తంజావూరు నుంచి తీసుకువచ్చారు. 450 ఏళ్ల నాటి ఏక శివ లింగాన్ని గర్భగుడిలో ప్రతిష్ఠించనున్నారు. ప్రహరీల వద్ద కూడా అన్ని రకాల దేవుళ్ల విగ్రహాల్ని శిల్పులు చెక్కుతున్నారు.

విగ్రహాలకు జీవం పోస్తున్న శిల్పి

భీమేశ్వరస్వామి ఆలయంలో చెక్కుతున్న విగ్రహాలు జీవం పోసినట్టుగా ఉన్నాయి. కాకినాడకు చెందిన కె.శంకరం శిల్పి తన శిష్యులు 12 మందితో కలిసి సుమారు 300లకు పైగా విగ్రహాల్ని ఆలయ ప్రాంగణంలో చెక్కారు. వీటికి రంగులు అద్దాల్సి ఉంది.

అద్భుత శిల్పకళ

పురాతన ఆలయంలోని శిల్పకళకు దీటుగా నిర్మించాలని ఆలయ కమిటీ నిర్ణయించింది. దాతల సహకారంతో ఖర్చుకు వెనుకాడకుండా అద్భుతంగా నిర్మాణం చేపట్టారు. స్థానికులను నిర్మాణం ఎంతో ఆకట్టుకుంటోంది.



అందరి సహకారంతో అభివృద్ధి



అందరి సహకారంతో ఆలయ పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో ఎక్కడా లేని విధంగా ఆలయం నిర్మించాలనే తలంపుతో 300కు పైగా దేవుళ్ల విగ్రహాల్ని ఏర్పాటు చేస్తున్నాం. అతి ఎత్తైన పురాతన శివలింగాన్ని ప్రతిష్టించి, తంజావూరు నుంచి తీసుకువచ్చిన వినాయక, పార్వతీదేవి విగ్రహాల్ని ప్రతిష్టించనున్నాం. ధ్వజస్తంభం, గాలిగోపురం, ప్రతిష్ఠా కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం.

– సన్నిధి రామ వెంకటేశ్వరరావు, చైర్మన్, భీమేశ్వరస్వామి ఆలయం, ఆకివీడు

మనసున్న మారాజు




బియ్యం, నగదు తీసుకునేందుకు బారులు తీరిన పేదలు, రాజా కలిదిండి కుమార రామరాజ బహద్దూర్

మొగల్తూరు : మూడు వందల ఏళ్ల చరిత్ర కలిగిన రాజ కుటుంబం వారిది. ఒకప్పుడు మన ప్రాంతాన్ని ఏకచత్రాధిపత్యంగా పరిపాలించారు. బ్రిటిష్ పాలన వచ్చాక ఆ సంస్థానం వారి చేతుల్లోకి వెళ్లింది. పూర్వీకులు ఇచ్చిన ఆస్తులు క్రమేణా కరిగిపోయాయి. అయినా తనకున్న దానిలో నుంచే దాన, ధర్మాలను వీడకుండా కొనసాగిస్తున్నారు మొగల్తూరు కోట సంస్థానాధీశుల వారసుడు రాజా కలిదిండి కుమార రామరాజా బహద్దూర్. ఇప్పటికీ ప్రతి నెలా 9వ తేదీన మొగల్తూరు కోటలోని తన నివాసంలో 100 మంది పేద వృద్ధులకు బియ్యం, నగదు పంపిణీ చేస్తున్నారు. చలికాలంలో దుప్పట్లు ఇస్తూ మనసున్న మారాజుగా పేదల మదిలో నిలుస్తున్నారు. మొగల్తూరు సంస్థానం చివరి పాలకులైన రాజా కలిదిండి లక్ష్మీనరసింహరాజా బహద్దూర్, రాజేశ్వరీదేవిలకు ఆఖరి సంతానంగా కుమార రామరాజా (రాంబాబు) 1934లో జన్మించారు. ఆయన పుట్టిన నాటికి మొగల్తూరు సంస్థానం బ్రిటిష్ వారి చేతుల్లో ఉంది.

మనసును కదిలించిన పాట

అమ్మా ఆకలి.. బాబూ ఆకలి.. పిల్లలు గన్న ఓ తల్లులారా.. మీ పిల్లలం మేమనుకోండి.. కాదనకండి.. లేదనకండి.. అంటూ 45 సంవత్సరాల క్రితం వచ్చిన ఓ సినిమా పాట ఆయన మనసు కదిలించింది. అప్పటి నుంచి మానవ సేవయే పరమార్థంగా భావించి పేద విద్యార్థులను చదివించడం, వికలాంగులకు, వృద్ధులకు నెలనెలా పింఛన్లు ఇస్తూ ఆదుకుంటున్నారు. తన వాటాకు వచ్చిన ఆస్తి కరిగిపోయినా భార్య పేరిట వచ్చిన ఆస్తినంతా ఈ విధంగా ఖర్చు చేస్తున్నారు. భార్య జానికీదేవి, కుమారులు, కుమార్తెలు సహకరించడంతోనే తాను పేదలకు సహాయం చేస్తున్నానని రాంబాబు తెలిపారు. ప్రతి నెలా పేదలకు బియ్యం, నగదు పంపిణీతో పాటు 45 ఏళ్లుగా ఆయన పుట్టిన రోజైన డిసెంబర్ 7న దుస్తులు పంపిణీ చేస్తున్నారు.



తాడేపల్లిగూడెం/ తాడేపల్లిగూడెం రూరల్/ ఏలూరు (ఆర్‌ఆర్ పేట) :

సమా
రాలో నిక్షి
గని స్మృతిగ
లను స్ఫు
కౌమరం..
చూసుకుం
స్మృతు
సం

ఫొటో అంటే కాంతి. గ్రఫీ అంటే రాత. అంటే కాంతితో రాయడాన్ని ఫొటోగ్రఫీ అంటారు. ఫొటోగ్రఫీ 1550 ప్రాంతంలో కుంభాకార కటకం సహాయంతో కెమెరాలతో ఫొటోలు తీసేవారు. ఆ తర్వాత బ్రిటిష్ శాస్త్రవేత్తలు లూయిస్ జీక్స్ వాండ్ డాగ్గిర్, ఫెన్నీఫాక్స్ టాల్‌బాట్ సంయుక్తంగా చేసిన పరిశోధనలు ఫలవంతమై
ఆధునిక ఫొటోగ్రఫీ ఆవిర్భవించింది. ఈ పరి
లో 1850 నాటికి ఫొటోగ్రఫీ వేగంగా అభివృద్ధి
ఫ్రాన్స్ దేశానికి చెందిన జోసఫ్ నైస్‌ఫోర్ నీప్సె
స్వయంగా కెమెరాను రూపొందించారు. 1826
సంవత్సరం మధ్య లూయిస్ డాగూరేతో కలిసి
శాశ్వతమైన కెమెరాను తయారు చేశారు. 183
19న డాగురే నుంచి ఫ్రెంచ్ ప్రభుత్వం కెమెరా
హక్కులు కొనుగోలు చేసి ప్రపంచానికి ఉచిత












.. ఫ్లాష్.. సెల్ఫీ


నేడు ఫొటోగ్రఫీ దినోత్సవం

**ఫొటో.. మధురజ్ఞాపకాల
ంహారం. ప్రకృతి అందం కంటి కెమె
క్షిప్తమవుతుంది. ఫొటో కలకాలం చెర
ా నిలిచి ఉంటుంది. జ్ఞాపకాల దొంతర
రణకు తెస్తుంది. బాల్యం.. యవ్వనం..
వృద్ధాప్యం.. వయసు ఏదైనా ఫొటోలలో
ంటే ఆ కిక్కే వేరు. నేడు ఆ నేత్రానందాల
ల పండగ. ఫొటోగ్రఫీ దినోత్సవం
ందర్భంగా ఆ పాత మాధుర్యాలపై
వన్ క్లిక్.. ఫ్లాష్.**



మొట్టమొదటి కెమెరా

ు
ణామక్రమం
ి చెందింది.
1816లో
6–29వ
జోసఫ్
9 ఆగస్టు
పేటెంట్
బహుమ




తిగా అందచేసింది. ఆ రోజునే ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. మొదట 124జి ఫిల్మ్‌పై చిత్రాలను ప్రింట్ వేసే వారు. మారుతున్న కాలానికనుగుణంగా 35 ఎంఎం ఫిల్మ్‌పై ఛాయాచిత్రాలను తీసి, ఆ ఫిల్మ్‌ను డార్క్ రూమ్‌లో డెవలప్ చేసి ఇచ్చేవారు. అనంతరం 1975లో స్టీవ్ శాసన్ అనే వ్యక్తి 23 సెకన్లలో దృశ్యీకరించే డిజిటల్ కెమెరాను తయారు చేశాడు. డిజిటల్ రంగంలో చోటు చేసుకున్న సరికొత్త మార్పుగా పేర్కొన్నారు. 1980వ దశకంలో కమర్షియల్ డిజిటల్ కెమెరా అందుబాటులోకి వచ్చింది. ఇదే కెమెరా మారుతున్న డిజిటల్ రంగాని కనుగుణంగా సరికొత్త సొబగులను అందిపుచ్చుకుంది. అదే విధంగా 1930లో వీడియో కెమెరా అందుబాటులోకి వచ్చింది. 1935 నాటికి బ్లాక్ అండ్ వైట్ ఫొటోలో వినూత్నమైన మార్పులు వచ్చాయి. రంగుల ఫొటోల ప్రపంచం కాంతులీనింది. జార్జి ఈస్ట్‌మన్ అనే శాస్త్రవేత్త జార్జి ఈస్ట్‌మన్ కొడాక్ పేరుతో ఒక సంస్థను నెలకొల్పి తొలిసారిగా రోల్ ఫిల్మ్‌ను తయారు చేశారు. 1980వ దశకంలో వీడియో కెమెరా వినియోగం విస్తరించింది. ప్రస్తుతం 5డీ సిరీస్‌లో డిజిటల్ కెమెరాలు, 4కె సిరీస్‌లో వీడియో కెమెరాలు అందుబాటులోకి వచ్చాయి. వీటితో ఎంత దూరంలో ఉన్న చిత్రాన్నైనా మరింత స్పష్టంగా చిత్రీకరించవచ్చు. ఎత్తయిన ప్రదేశాల నుంచి సైతం ఫొటో, వీడియోలను చిత్రీకరించే డ్రోన్ వంటి పరికరాలు అందుబాటులోకి వచ్చాయి.

సాంకేతికతలో ఎన్నో మార్పులు..

చిన్నతనంలో పాఠశాలలో గ్రూపు ఫొటోలు తీయించుకున్న అనుభవాలు చాలా మందికి పదిలంగా ఉంటాయి. నల్లగుడ్డ కప్పి ఉన్న స్టాండుకు అమర్చిన ఒక కెమెరాతో ఫొటోలు తీయడానికి నల్లని గుడ్డలోకి తలనుపెట్టి క్లిక్ మనిపించేవారు. దీనికని ఫీల్డ్ కెమెరా అంటారు. అక్కడి నుంచి కెమెరాలు అనేకవిధాలుగా రూపాంతరం చెందుతూ వచ్చాయి. అనేక సొబగులు అద్దుకుని, సాంకేతికతను సొంతం చేసుకుని ఫొటోలకు నగిషీలు అద్దుతున్నాయి. సోడియం వంటి ద్రావణాలు ఉపయోగించి డార్క్‌రూంలోకి వెళ్లి ఆ ఫొటోలు కడిగే రోజులు పోయాయి. ఆదిలో ఒక గ్రూప్ ఫొటో తీయాలంటే ఫొటోగ్రాఫర్‌కు వారం రోజులు పట్టేదట. అప్పట్లో ఉన్న ఫీల్డు కెమెరాలో లెన్సులు సరిచేసుకుని, మంచి వేసవిలో మిట్ట మధ్యాహ్నం ఫొటో తీయించుకునే వారందరినీ ఒక చోటకు చేర్చితేనే గానీ ఫొటో తీయడం సాధ్యపడేది కాదట. దానిని ప్రింట్ వేయడానికి మరో 10 రోజులు పట్టేదని అలనాటి ఫొటోగ్రాఫర్లు చెబుతుంటే విచిత్రంగా అనిపిస్తుంది. డిజిటల్ యుగం వచ్చాక వచ్చిన మార్పులు అన్నీ ఇన్నీ కావు. ఒకప్పుడు ఫొటోలు తీసేందుకు ప్రత్యేకంగా కెమెరాలు ఉండగా నేడు అదే క్వాలిటీతో సెల్‌ఫోన్‌లో కెమెరాలు అమర్చారు. దీంతో ప్రస్తుతం అంతా సెల్ఫీల కాలం నడుస్తోంది. ప్రొఫెషనల్స్ తప్ప కెమెరాలను పెద్దగా ఎవరూ ఉపయోగించడం లేదు. గతంలో ఏలూరు, పాలకొల్లు, అత్తిలి, భీమవరం, తణుకు, నిడదవోలు ప్రాంతాలలో పేరెన్నిగన్న ఫొటో గ్రాఫర్లు ఉండేవారు. అలాంటి వారు జిల్లాలో ప్రస్తుతం ఇద్దరు, ముగ్గురు మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం ఈ రంగంలోకి ఎక్కువ మంది అమెచ్యూర్స్ ప్రవేశించారు. పనితనంపై కంటే డిజిటల్ జ్ఞానాన్ని వినియోగించుకోవడంలో నైపుణ్యం సాధిస్తున్నారు.

– ఫొటోలు : ఎస్‌కె.రియాజ్







అప్పటి కెమెరాతో నందం తాతయ్య



ఫొటోగ్రఫీలో తాతయ్య

తాడేపల్లిగూడెం : అత్తిలికి చెందిన నందం తాతయ్య ఫొటోగ్రఫీలో జిల్లావ్యాప్తంగా పేరొందారు. ఆయన వయసు 60 కాగా 50 ఏళ్ల అనుభవం ఆయన సొంతం. పదో ఏట ఫొటో స్టూడియోలో పనిచేసేందుకు చేరిన ఆయన ఫొటోగ్రఫీలో వచ్చిన అనేక మార్పుల్లో భాగస్వాములయ్యారు. అప్పట్లో ల్యాబ్‌లో నలుపు తెలుపు చిత్రాలు వేసే పనిపై ఆకళింపు సంపాదించిన ఆయన ఇప్పటికీ అత్తిలిలో శ్రీలక్ష్మీ ఫొటో స్టూడియో నిర్వహిస్తున్నారు. ప్లేట్ కెమెరా నుంచి ఫీల్డ్ కెమెరా, ఫిల్మ్ కెమెరా, 12 స్నాప్స్ రీల్ కెమెరా, 36 రీల్ కెమెరాలను వినియోగించినట్టు ఆయన తెలిపారు. టువీ క్యాబినెట్, నాలుగు ఇంటు ఆరు, ఫుల్ సైజు ఫొటోలను ప్లేట్ కెమెరాలో తయారు చేసిన అనుభవం తాతయ్యకు ఉంది. జిల్లా ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. ఫొటోగ్రఫీ పోటీల్లో అనేక బహుమతులు సాధించారు. పిఠాపురంలోని శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం ఆస్థాన ఫొటోగ్రాఫర్‌గా సేవలందిస్తున్నారు.

డ్రిప్ ఇరిగేషన్‌తో సాగునీరు, పెట్టుబడి ఆదా



డ్రిప్ ఇరిగేషన్‌పై అవగాహన కలిగిస్తున్న దృశ్యం

బుట్టాయగూడెం: డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంటల సాగుపై అవగాహన పెంచుకోవాలని ఏపీఎంఐపీ పీడీ షాజానాయక్ అన్నారు. శుక్రవారం కేఆర్‌పురం ఐటీడీఏలో డ్రిప్ ఇరిగేషన్ వినియోగం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో గిరిజన రైతులకు అవగాహన కల్పించారు. షాజానాయక్ మాట్లాడుతూ డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటి ఆదాయం పెరగడమే కాకుండా మొక్కలకు నేరుగా సాగు నీరు అందుతుందన్నారు. అవసరాన్ని బట్టి ఎరువులను కూడా డ్రిప్ ద్వారానే ఏర్పాటు చేసుకోవచ్చని వివరించారు. వారంలో ఒక రోజు మెయిన్, సబ్ లైన్లను క్లీన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. లేకుంటే ఇసుక పేరుకుపోతుందని అన్నారు. డ్రిప్ ద్వారా ఆదాయం పెట్టుబడుల ఆదాయం కూడా మిగులుతుందని వివరించారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీఏవో శ్యామ్ కుమారి, ఉద్యాన శాఖ అధికారులు కోటయ్య, రవిరాజు, వివిధ ప్రాంతాల గిరిజన రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల డిమాండ్లపై సానుకూల స్పందన

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : గుంటూరులోని మున్సిపల్ డైరెక్టరేట్ కార్యాలయం వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఈ నెల 17న నిర్వహించిన మున్సిపల్ ఉపాధ్యాయుల ధర్నా ఫలితంగా డిమాండ్లపై మున్సిపల్ శాఖ డైరెక్టర్ సానుకూలంగా స్పందించారని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజగోపాల్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీఎన్‌వీ ప్రసాదరావు, బీఏ సాల్మన్‌రాజు, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, బి.గోపీమూర్తి వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులు, భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించేందుకు అంగీకరించినట్లు తెలిపారు. అంతర మున్సిపల్ బదిలీలు, మున్సిపల్ పాఠశాలల్లో ఎంఈఓ, ఉప విద్యాశాఖాధికారి పోస్టులను మంజూరు చేస్తామని, మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు, ఆంగ్ల మాధ్యమాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇతర సమస్యలపై మున్సిపల్ శాఖ మంత్రితో చర్చించి పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారన్నారు. ఈ సందర్భంగా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

మంత్రి పదవి నుంచి తొలగించండి

గోపాలపురం : దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆదినారాయణ రెడ్డిని తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జేష్ట సతీష్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక రహదారి బంగ్లా వద్ద శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై అగౌరవంగా మాట్లాడినా సీఎం చంద్రబాబు నాయుడు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. దళితులన్నా, దళితుల పిల్లలన్నా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రబాబుకు, టీడీపీ మంత్రులకు పడదని ఆరోపించారు. ఆదినారాయణ రెడ్డిని పదవి నుంచి తొలగించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సతీష్‌బాబు డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తే రాబోయే ఎన్నికల్లో దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఆయన వెంటన మట్టపర్తి రామ్మోహన్‌రావు, పిట్టారామారావు, మద్దాల సనారీ, దాసరి కుటుంబరావు తదితరులు ఉన్నారు.


ఉద్యోగుల కాంట్రాక్టు గడువు పొడిగింపు

ఏలూరు (మెట్రో) : కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంవత్సర కాలం గడువును పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్‌ఎస్ హరనాథ్, చోడగిరి శ్రీనివాసరావు శుక్రవారం పేర్కొన్నారు. జూలై 31కి వీరి గడువు పూర్తికాగా, మరో ఏడాది కాలం పొడిగిస్తూ ఆర్థిక శాఖ జీఓలు 144, 145ను విడుదల చేసిందని తెలిపారు.

నిబంధనల సడలింపు

కారుణ్య నియామకాలకు సంబంధించి విద్యార్హతల్లో సడలింపు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ 112 విడుదల చేసిందని ఎన్జీఓ సంఘం జిల్లా కార్యదర్శి చోడగిరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇప్పటి వరకూ ఉన్న డిగ్రీ విద్యార్హత ఇక నుంచి ఇంటర్‌కు తగ్గించినట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసేందుకు ఉద్యోగంలో చేరిన తరువాత ఐదేళ్ల అవకాశం ఉందని పేర్కొన్నారు.

గురువులకు దిగాలు



ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) :

గురువుల వద్ద పాఠాలు నేర్చుకున్న శిష్యులు గురుదక్షిణ చెల్లించకపోతే ఆ విద్యకు సార్థకత ఉండదని ఆర్యోక్తి. కానీ రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలలుగా పాఠాలు చెబుతున్నా కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్లకు జీతాలు చెల్లించడం లేదు. దీనికి తోడు ఇప్పటికీ వారిని రెన్యువల్ చేయకుండా సందిగ్ధంలో పడేసింది. ప్రభుత్వం ఏకీకృత సర్వీసులకు పచ్చజెండా ఊపేసిన నేపథ్యంలో తమకు రెన్యువల్ దక్కుతుందా లేదా అనే దిగులు వారిని వెంటాడుతోంది.

కనీస వేతనం లేదు

కనీస వేతన చట్టం ప్రకారం కాంట్రాక్ట్ లెక్చరర్లకు ఇవ్వాల్సిన జీతాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం వీరికి ఇవ్వడం లేదు. వీరి కాంట్రాక్టును రెన్యువల్ చేయకపోవడంతో పనిచేస్తున్నా పనిచేయనట్టే. ఏప్రిల్, మే నెలల్లో వేసవి సెలవుల సందర్భంగా వీరికి జీతాలు రాలేదు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడిచినా జీతాలు విడుదల చేయకపోవడంతో అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ఇప్పటి వరకూ వీరికి రూ.18 వేలు జీతం ఇస్తుండగా ఈ ఏడాది నుంచి 50 శాతం పెంచుతూ రూ.27 వేలు ఇస్తామని ప్రకటించినా అమలు కావడంలేదు. తెలంగాణలో కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్లకు ప్రభుత్వం రూ.37,100 జీతంగా చెల్లిస్తోంది.

రుణం తీరిపోనుందా!

రెన్యువల్ చేస్తారో లేదో అనే సందిగ్ధంలో ఉన్న కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్లకు సర్వీస్ రూల్స్ టెన్షన్ పట్టుకుంది. వీటికి ఆమోదముద్ర పడడంతో స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు వచ్చే అవకాశం ఉంది. ఈనేపథ్యంలో కళాశాలలతో తమ రుణం తీరిపోయినట్లేనని ఆందోళన చెందుతున్నారు.

16 ఏళ్లుగా..

ఎప్పటికైనా రెగ్యులర్ కాకపోతామా అనే ఆశతో 16 ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్లకు ప్రభుత్వం ఈ ఏడాది మరో టెన్షన్ పెట్టింది. జిల్లాలో 32 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 230 మంది కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లు పని చేస్తున్నారు. కళాశాలలు ప్రారంభమై మూడో నెల గడుస్తున్నా వారిని రెన్యువల్ చేయలేదు. జీతాలు విడుదల చేయలేదు.

అన్యాయం చేయొద్దు



ఏకీకృత సర్వీస్ రూల్స్ వల్ల పదోన్నతులు చేపడితే ఇప్పటి వరకూ పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను మినహాయించాలి. స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించ కూడదని జీఓ 223 చెబుతోంది. కాంట్రాక్టు లెక్చరర్లకు అన్యాయం చేసే దిశగా అడుగులు వేయడం దారుణం.

– జి.శ్యాం కుమార్, జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ కాంట్రాక్ట్ లెక్చరర్ల అసోసియేషన్

వేరే ఆధారం లేదు



16 ఏళ్లుగా ఈ వృత్తినే నమ్ముకున్నాం. ఈ ఏడాది రెన్యువల్ చేస్తే మూడేళ్ల కాలపరిమితికి చేస్తామని చెబుతున్నారు. అందుకు తగిన చర్యలు తీసుకోలేదు. కాంట్రాక్టులు రెన్యువల్ చేయకపోతే రోడ్డున పడతాం. ఇప్పటికే అందరికీ 40 సంవత్సరాల వయసు దాటిపోవడంతో కొత్తగా వేరే ఉద్యోగం కూడా వచ్చే అవకాశం లేదు.

– సీహెచ్ వీఎన్ మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ కాంట్రాక్ట్ లెక్చరర్ల అసోసియేషన్

కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి

నిడదవోలు : విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని యూనియన్ ఐదు జిల్లాల ప్రధాన కార్యదర్శి కె.మోహనరావు ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ హాలులో శుక్రవారం డివిజన్ అధ్యక్షుడు ఎన్.చంద్రరావు అధ్యక్షతన నిర్వహించిన ఏపీ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల కాంట్రాక్టు కార్మికులున్నారని, తెలంగాణ మాదిరిగా వీరిని రెగ్యులైజ్ చేయాలని, విధి నిర్వహణలో మరణించే కార్మికుల కుటంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు భూక్యా నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు జీపీఎఫ్ సౌకర్యాన్ని కొనసాగించాలన్నారు. జిల్లా కార్యదర్శి వి.రాము మాట్లాడుతూ ఫీల్డు ఉద్యోగులకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. కాంట్రాక్టు కార్మికుల ప్రతినిధి వై.భాస్కర్ మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఆకుల వెంకట్రావు, ఎస్.శ్రీనివాసరావు, డి.వాసుదేవరావు, బి.దుర్గాప్రసాద్, కె.రవి, కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి మోహనరావు

గొర్రెల కాపరుల కార్పొరేషన్ ఏర్పాటుకు డిమాండ్

గోపాలపురం: గొర్రెల కాపరులకు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బీసీ చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెలగల దుర్గారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజంపాలెంలోని గొర్రెల సొసైటీ మండల అధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావు నివాసం వద్ద శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఏడాదిలో ఆరునెలలు వలస జీవితాలు గడుపుతున్న గొర్రెల కాపరులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయన్నారు. 1994–95లో నాటి ముఖ్యమంత్రి రామారావు గొర్రెల కాపరులకు బంజరు భూములు ఇస్తామని, ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తామని, కాపరుల పిల్లలకు ఉచిత విద్యను అందిస్తామని, ప్రతి జిల్లాలోనూ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు తుంగలో తొక్కారని ఆరోపించారు. చింతపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాము కాటు, విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోతున్న గొర్రెల కాపరులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రోడ్డు ప్రమాదాల్లో వందలాది గొర్రెలు మృత్యువాత పడ్డా నష్ట పరిహారం మంజూరు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో గోపనబోయిన రామారావు, మండల బీసీ సంఘం నాయకులు తానింకి గంగరాజు, వి.నాగేశ్వరరావు, నీలపాల సత్యనారాయణ, పాముల మునేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీసీ చైతన్య సంక్షేమ సంఘం నాయకులు

రుణాల రికవరీపై ఆరా

చింతలపూడి : స్థానిక కేంద్ర సహకార బ్యాంక్ పరిధిలోని రైతులకు 2016–17 సంవత్సరంలో రూ.245 కోట్ల రుణాలు అందించామని ఆ బ్యాంక్ జిల్లా చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు తెలిపారు. చింతలపూడి సహకార సంఘాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. రుణాల మంజూరు, రికవరీపై ఆరా తీశారు. వీటిలో రూ.125 కోట్లు స్వల్పకాలిక, రూ.98 కోట్లు దీర్ఘకాలిక రుణాలుగా ఇచ్చామన్నారు. కాపు రుణాలు రూ.50 లక్షలు, బీసీలకు రూ.25 లక్షలు, ఎస్సీలకు రూ.18 లక్షలు, ఎస్టీలకు రూ.4 లక్షలు, జేఎల్‌జీ, ఆర్‌ఎంజీ గ్రూపులకు రూ.50 లక్షల రుణాలు అందించామని వివరించారు. వీటిని సద్వినియోగం చేసుకుని సకాలంలో తిరిగి చెల్లించాలని రైతులను కోరారు. భూమి అభివృద్ధికీ రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటేశ్వరరావు, ఏజీఎం ఎం.కృష్ణారావులను సొసైటీ కార్యదర్శి ఎంవీఆర్‌ఎల్ బాలకృష్ణ, సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీసీసీబీ ఓఎస్‌డీ ఫణికుమార్, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఆక్సిజన్ వచ్చింది

సాక్షి ఎఫెక్ట్

జంగారెడ్డిగూడెం : స్థానిక ఏరియా ఆసుపత్రిలో వైద్యాధికారులు ఆక్సిజన్ సిలిండర్‌లు రప్పించారు. ఆక్సిజన్ సిలిండర్లు అంతంతమాత్రమే శీర్షికన 'సాక్షి' శుక్రవారం ప్రచురించిన కథనానికి వైద్యాధికారులు స్పందించారు. ఎనిమిది ఆక్సిజన్ సిలిండర్లు ఆసుపత్రికి వచ్చినట్లు ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ స్వామి తెలిపారు. మరో 15 ఆక్సిజన్ సిలిండర్‌లు శనివారం నాటికి రానున్నాయని వెల్లడించారు.

అరకొర వేతనం.. జీవితం దుర్భరం

● సమ్మెలో గ్రామీణ తపాలా ఉద్యోగులు ● మూతపడిన బ్రాంచి పోస్టాఫీసులు ● మూడో రోజూ కొనసాగిన సమ్మె

ఆచంట :

నిర్ణీత పని గంటలకు మించి పని.. అరకూలికి మించి దక్కని వేతనం.. ఏళ్ల తరబడి దుర్భర జీవనం.. ఇదీ గ్రామీణ తపాలా ఉద్యోగుల దుస్థితి. పట్టణ ప్రాంత ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నా వీరికి వేతనాల్లో వ్యత్యాసం చూపుతున్నారు. రోజు కూలి రూ.500 ఉండగా, సగటున వీరికి రూ.250 మించి దక్కడంలేదు. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం గ్రామీణ తపాలా ఉద్యోగులు దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మె శుక్రవారం మూడో రోజూ కొనసాగింది. జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. బ్రాంచి పోస్టాఫీసులు మూత పడ్డాయి. గ్రామాల్లో తపాలా సేవలు నిలిచిపోయాయి.

ఒకశాఖ.. రెండు వ్యవస్థలు

ఏ ప్రభుత్వ శాఖలోనూ లేనివిధంగా తపాలా శాఖలో రెండు వ్యవస్థలు పనిచేస్తున్నాయి. పట్టణ ప్రాంతాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లో ఒకే రకమైన పనిచేస్తున్నా సిబ్బందిని రెండు రకాలుగా విభజించి వేతనాలు చెల్లిస్తున్నారు. తపాలా శాఖకు గ్రామీణ కార్యాలయాల నుంచి పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరుతున్నా ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని గ్రామీణ తపాలా ఉద్యోగులు (జీడీఎస్) ఆవేదన చెందుతున్నారు. దేశ వ్యాప్తంగా డిపార్టుమెంటు సిబ్బంది కంటే వీరు అధికంగా ఉన్నారు. వీరంతా గ్రామాల్లో బ్రాంచి పోస్టు కార్యాలయాల్లో ఉత్తరాల భట్వాడా, బ్యాగుల తరలింపు, డిపాజిట్ల సేకరణ వంటి పనులు చేస్తున్నారు. ఏడో వేతన సంఘం సిఫారసులతో పట్టణ ఉద్యోగుల జీతాలు పెరిగినా, జీడీఎస్‌లకు నెలకు అన్ని అలవెన్సులు కలుపుకుని రూ.8 వేల నుంచి రూ.పదివేల లోపే వేతనాలు అందుతున్నాయి. కూలి పనులకు వెళితే రోజుకు రూ.500 వరకు వస్తుండగా తమకు సగటున రూ.250కి మించి రావడంలేదని జీడీఎస్‌లు వాపోతున్నారు. భవిష్యత్‌లో మంచి రోజులు వస్తాయనే ఆశతో పనిచేస్తున్నామని, పెరిగిన నిత్యవసరాల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచి తమను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.


పాలకొల్లులో సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు

డిమాండ్లు

- ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ రిపోర్టు తక్షణమే అమలు చేయాలి.
- జీడీఎస్‌లకు 8 గంటల పని కల్పించి రెగ్యులర్ చేయాలి.
- కోర్టు తీర్పుల ప్రకారం పెన్షన్ మంజూరు చేయాలి.
- టార్గెట్లపేరుతో సిబ్బందిపై వేధింపులు ఆపాలి.

వేతనంలో వ్యత్యాసం



ఒకే సంస్థలో రెండు వ్యవస్థలు నడుస్తున్నాయి. డిపార్టుమెంటు ఉద్యోగులు మేము ఒకే రకమైన పనిచేస్తున్నాం. కానీ వేతనంలో వ్యత్యాసం చూపడం దారుణం. ప్రభుత్వం తక్షణమే మాకు న్యాయం చేయాలి.

– బాదరాల వీరాంజనేయులు, భీమవరం డివిజన్ సహాయ కార్యదర్శి, ఏఐజీడీఎస్‌యూ

కనీస వేతనం అమలు చేయాలి



ప్రభుత్వం కార్మికులకు నెలకు రూ.15 వేలు కనీస వేతనం ప్రకటించింది. గ్రామీణ తపాలా ఉద్యోగులకు రూ.8 వేల నుంచి రూ.10 వేల లోపే వస్తోంది. ఖర్చులు, ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. మాకు కనీస వేతనం అమలు చేయాలి.

– వీవీ నాగేశ్వరరావు, భీమవరం డివిజన్ అధ్యక్షుడు, ఏఐజీడీఎస్‌యూ

స్పెక్ట్రోస్కోపితో లోహాల పరిశోధన


వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు

భీమవరం : ఇండక్టివ్ కపుల్డ్ ప్లాస్మా ఆప్టికల్ ఎమిషన్ స్పెక్ట్రోస్కోపి (ఐసీపీ వోఈఎస్) పరికరం ద్వారా లోహాలను పరిశోధించే అవకాశం ఉందని స్టార్ టెక్ ల్యాబ్స్ శాస్త్రవేత్త డాక్టర్ మధు అన్నారు. భీమవరం విష్ణుకాలేజీ ఆఫ్ ఫార్మశీలో హ్యాండలింగ్ ఆఫ్ అనలిటికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ అండ్ గ్రీన్ కెమికల్ టెక్నిక్స్ అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహించే వర్క్‌షాపును శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇటువంటి వర్క్‌షాపుల ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను మరింత మెరుగుపర్చుకోవచ్చన్నారు. వర్క్‌షాపునకు వివిధ కళాశాలలకు చెందిన 100 మంది విద్యార్థులు హాజరయ్యారు. కళాశాలలోని హెచ్‌వీఎల్‌సీ, డీఎస్‌సీ, ఏఏఎస్, జీసీయూవీ, ఆటో ఎనలైజర్ వంటి అనలెటికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ ప్రయోగాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ డి.బసవరాజు, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ ప్రసాదరాజు పాల్గొన్నారు.

కౌలు రైతుల గ్రూపు ఖాతాల రద్దు దారుణం



కైకరంలో బ్యాంక్ వద్ద కౌలు రైతులు ధర్నా

ఉంగుటూరు: కౌలు రైతుల గ్రూపు ఖాతాలను బ్యాంక్ అధికారులు రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో కైకరం ఎస్‌బీఐ వద్ద శుక్రవారం ధర్నా చేశారు. బ్యాంక్ మేనేజర్, ఫీల్డ్ అధికారి కౌలు రైతులకు అన్యాయం చేస్తున్నారని నినదించారు. కార్యక్రమంలో ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కౌలు రైతులకు పంట రుణాలు ఇచ్చామంటూ బ్యాంక్ అధికారులు అబద్దాలు చెబుతున్నారని ఆరోపించారు. కైకరంలో బ్యాంక్‌లో పంట రుణాలు గత రెండు నెలలుగా కౌలు రైతులు తీరుగుతున్నా ఫలితంలేదన్నారు. రుణార్హత గుర్తింపు కార్డులు పొంది జేఎల్ గ్రూపులుగా ఏర్పడిన వ్యవసాయ అధికారితో సర్టిఫై చేయించుకొని ఓపెన్ చేసిన కౌలు రైతులు బ్యాంక్ ఖాతాలను రద్దు చేయటం దారుణమన్నారు. కౌలు రైతుల బ్యాంక్ ఖాతాలను రద్దు చేసిన వారిపై చర్య తీసుకోవాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ వెంకట కృష్ణారావు, కొర్ని అప్పారావు, పి.రాంబాబు, ఎన్.ఉదయ బాలాజీ, నగేష్, పాల్గొన్నారు.

10 ఇసుక ర్యాంపులకు అనుమతులు

పోలవరం రూరల్ : జిల్లాలో 10 ఇసుక ర్యాంపు ల్లో తవ్వకాలకు అనుమతులు ఉన్నాయని భూగర్భ గనుల శాఖ ఏడీ పి.మోహనరావు తెలి పారు. పట్టిసీమ ఎత్తిపోతల నిర్మాణ ప్రాంతంలో ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. పోలవరం, గూటాల, తాడిపూడి, ప్రక్కిలంక, ఔరంగాబాద్, కొవ్వూరు, బల్లిపాడు, కోడేరు, ఖండవల్లి, ముత్యాలమ్మపాలెం ర్యాంపులకు ఇసుక తవ్వకాలకు అనుమతులు ఉన్నాయని చెప్పారు. ఓపెన్ రీచ్‌లలో యూనిట్‌కు రూ. 500, డీసిల్టింగ్ రీచ్‌లో యూనిట్‌కు రూ.800 ధర నిర్ణయించామన్నారు. తవ్వకాలకు యంత్రాలు ఉపయోగించకూడదని తెలిపారు. ఆయన వెంట ఏజీ జి.కృష్ణమూర్తి ఉన్నారు.

‘ఆదివాసీల హక్కులను కాలరాస్తున్నారు’

బుట్టాయగూడెం: ఏజెన్సీలోని గిరిజన చట్టాలను ప్రభుత్వం, అధికారులు కాపాడాలని ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మొడియం శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఇటీవల ఒక ఘటనకు సంబంధించి బుట్టాయగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫారెస్ట్ అధికారులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదయినట్టు తెలిపారు. ఆ కేసుకు సంబంధించి ముద్దాయిలు బాధితులు, సాక్షులను వేదిస్తూ ఆదివాసీ హక్కులను కాలరాస్తుందన్నారని విమర్శించారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

పెద్దాసుపత్రిలో ప్రతి శుక్రవారం తనిఖీలు

ఏలూరు (సెంట్రల్):

రోగుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్సీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రాము సూర్యారావు సిబ్బందికి సూచించారు. స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని పలు వార్డులను శుక్రవారం ఆయన సీహెచ్ఎస్ డాక్టర్ శంకర్రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏవీఆర్ మోహన్‌లతో కలిసి పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వారంలో ప్రతి శుక్రవారం తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వమిచ్చే కిట్స్‌నే వినియోగించాలని ఆయన బాలింతలకు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ జగన్నాథరావు, జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.


రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాము సూర్యారావు

మసీదు సమీపంలో మద్యం షాపు

సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ముస్లింల ఆందోళన

నరసాపురం : పట్టణంలో మద్యం మంటలు చల్లారడంలేదు. పట్టణం మీద నుంచి 216 జాతీయ రహదారి వెళుతుండటంతో మద్యం షాపులను ఇళ్లు, ఆలయాల మధ్య ఏర్పాటు చేస్తున్నారు. వీటికి వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనలు చేస్తున్నా పట్టించుకునే నాథుడులేడు. పట్టణంలోని పీచుపాలెం రోడ్డులోని పెద్ద మసీదు సమీపంలో ఇటీవల ఏర్పాటుచేసిన మద్యం షాపునకు వ్యతిరేకంగా స్థానిక ముస్లింలు శుక్రవారం సబ్‌కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. దీంతో సబ్ కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ ఎక్సైజ్ సీఐ గోపాలకృష్ణను పిలిచి మాట్లాడారు. నిబంధనల ప్రకారం అక్కడ అనుకూలతను పరిశీలించే అనుమతి ఇచ్చామని సీఐ చెప్పారు. దీంతో విచారించి న్యాయం చేస్తానని సబ్‌కలెక్టర్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో అంజుమన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ బులిమస్తాన్, ఎండీ దావూద్ ఖాన్, ఎండీ గఫార్‌ఖాన్, షేక్ అస్మత్ తాతా, షేక్ సిలార్‌సాహెబ్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.


సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ముస్లింలు

త్వరలో పాలకొల్లులో బీసీ శంఖారావ సభ



పోడూరు : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో త్వరలో పాలకొల్లులో బీసీ శంఖారావ సభ నిర్వహించనున్నట్లు ఆ సంఘం డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీహెచ్ వెంకటేష్ వడయార్, చినిమిల్లి గణపతిరావు తెలిపారు. జిన్నూరులో శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడారు. రాజ్యసభలో ఆమోదం పొందిన బీసీ బిల్లును వెంటనే పార్లమెంటులోనూ ఆమోదించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఇది జరిగితే బీసీలపై దాడులు తగ్గుతాయని, ఎస్సీ, ఎస్టీల మాదిరిగా బీసీ అట్రాసిటీ హక్కు వర్తిస్తుందని వివరించారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా బీసీ కులాలవారేనని, మన జిల్లాలో 42 లక్షల మంది జనాభాలో 28 లక్షల బీసీ జనాభా ఉన్నారని తెలిపారు. రాబోయే కాలంలో జిల్లా నుంచి చట్టసభలకు ఐదు స్థానాలను బీసీలకు, నాలుగు స్థానాలు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. దీంతో బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. సమావేశంలో సంఘం నాయకులు కోరుకొండ సుబ్బారావు, అంగర సత్యనారాయణ పాల్గొన్నారు.

చల్లబడిన పెనుగొండ 'పంచాయతీ'

డిసెంట్‌లు, వాయిదాలు లేకుండా కొనసాగిన పంచాయతీ సమావేశం

పెనుగొండ : ఎప్పుడూ వాడీ వేడిగా జరిగే పంచాయతీ సమావేశంలో వాతావరణం చల్లబడింది. ఇరువర్గాల మధ్య స్నేహ గీతిక వీచింది. దీంతో శుక్రవారం సర్పంచ్ యాదాల ఆశాజ్యోతి అధ్యక్షతన నిర్వహించిన పెనుగొండ పంచాయతీ అత్యవసర సమావేశం ప్రశాంతంగా సాగింది. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గత కొన్ని సమావేశాలు డిసెంట్‌లు, ఆరోపణలు, ప్రత్యారోపణలతో వాయిదా పడుతూ వస్తుండడంతో గ్రామంలో అభివృద్ధి కుంటుపడింది. శుక్రవారం నాటి సమావేశం సైతం డిసెంట్‌తో వాయిదా పడుతుందంటూ ప్రచారం జరిగింది. దీనికి భిన్నంగా ఇరువర్గాల మధ్య స్నేహగీతిక వీయటంతో చలోక్తులు, దరహాసాలతో సమావేశం కొనసాగింది.

చెత్త సేకరణ అంశం వాయిదా

అజెండాలోని ఆరు అంశాలకు గాను అయిదింటిని ఏకగ్రీవంగా ఆమోదించారు. పెనుగొండ పంచాయతీ పరిధిలో చెత్తసేకరణను ప్రయివేటు కంపెనీ సంఘమిత్రకు అప్పగించి రోజువారీ సంబంధిత గృహ, దుకాణాల వారి నుంచి రుసుం వసూలు అంశాన్ని ప్రవేశ పెట్టారు. దీని వలన ప్రజలు ఇబ్బందులు పడతారంటూ సభ్యులు అభ్యంతరం చెప్పడంతో వాయిదా వేశారు.



పెనుగొండ పంచాయతీ సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ ఆశాజ్యోతి

- గ్రామంలో వివిధ ప్రాంతాల్లో త్రాగు నీటి సమస్య పరిష్కారానికిగాను రూ.14.52 లక్షలతో చేపట్టే పనులకు ఆమోదం తెలిపారు.
- పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి నివారణకు ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకర్ల బిల్లుల చెల్లింపులను ఆమోదించారు. /
- చింతగుంజల వారి వీధిలో భూగర్భ డ్రెయినేజీ నిర్మాణానికి, ఎల్‌ఈడీ బల్బుల ఏర్పాటుకు అవసరమైన ప్రాంతాల్లో మూడో కండక్టర్ వైరు వేసేందుకు ఆమోదం తెలిపారు. గ్రామ కార్యదర్శి జీవీవీ సత్యనారాయణ, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

సమయం లేకే కలిశారా!

పాలక వర్గం పదవీ కాలం ముగియనుండడంతో ఇరువర్గాలు ఇప్పటికైనా గ్రామాభివృద్ధిపై కలిసి ముందుకు సాగాలన్న అభిప్రాయానికి రావటంతో సయోధ్య కుదిరినట్లు భావిస్తున్నారు. ఇదీకూడా అంశాల వారీగా సయోధ్య కొనసాగించాలని నిర్ణయానికి ఇరువర్గాలు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. శుక్రవారం వీచిన స్నేహ గీతిక ఎన్నాళ్లు ఉంటుందోనంటూ పలువురు వ్యాఖ్యానించడం విశేషం.

ఆధ్యాత్మికం


సామూహిక వరలక్ష్మీ వ్రతం



పెనుగొండ వాసవీ ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం చేస్తున్న మహిళలు

పెనుగొండ : శ్రావణ శుక్రవారం సందర్భంగా పెనుగొండ నగరేశ్వర మహిషాసురమర్దనీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక పూజల్లో పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 600 మంది మహిళలు పాల్గొన్నారు. పూజల్లో పాల్గొన్న మహిళలకు జాకెట్టు, లక్ష్మీరూపు, ప్రసాదం పంపిణీ చేశారు. వరలక్ష్మీ వ్రతాన్ని ఆలయ అర్చకులు కోట వెంకటసుబ్రహ్మణ్యం, వేద పండితుడు అనిపెద్ది సాయికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన చేశారు. కార్యక్రమంలో నూలి చినగణేష్, కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.
– పెనుగొండ లింగాల వీధిలోని కోదండ రామాలయంలోనూ, చెరుకువాడ శివాలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వేంకటేశ్వరస్వామికి 5.5 కేజీల వెండి మకర తోరణం



పెనుగొండలో వేంకటేశ్వర స్వామికి అలంకరించిన వెండి మకర తోరణం

పెనుగొండ : పెనుగొండలోని నగరేశ్వర మహిషాసురమర్దనీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలోని అలివేలు మంగ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి కి భక్తులు 5.5 కేజీల వెండి మకర తోరణాన్ని శుక్రవారం సమర్పించారు. అమెరికాలో నివాసం ఉంటున్న మెంటా ప్రసన్ననారాయణ, నాగమణి దంపతులు ఈ తోరణాన్ని అందజేశారు. మకరతోరణానికి వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు నూలి రమణమూర్తి, తాతాజీ ఉప సర్పంచ్ నూలి ధీరజ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సంప్రోక్షణ చేసి స్వామివారికి అలంకరించారు.

వృద్ధురాలి అంత్యక్రియలపై సందిగ్ధత

ప్రజా ప్రతినిధులు, అధికారుల చొరవతో పరిష్కారమైన సమస్య

పోడూరు : మండలంలోని వేడంగిపాలెంలో ఒక వృద్ధురాలి అంత్యక్రియలపై సందిగ్ధత నెలకొంది. గ్రామానికి చెందిన గంధం వెంకాయమ్మ(90) శుక్రవారం ఉదయం మృతిచెందింది. కాపు సామాజిక వర్గానికి చెందిన ఆమె కుటుంబసభ్యులు క్రైస్తవ మతం స్వీకరించారు. దీంతో క్రైస్తవ మత సంప్రదాయం ప్రకారం మృతదేహాన్ని ఖననం చేయాలని కుటుంబసభ్యులు భావించారు. ఇదే విషయాన్ని సామాజిక వర్గ పెద్దలకు తెలిపారు. అయితే హిందూ సంప్రదాయం ప్రకారం మృతదేహాలను దహనం చేసి అంత్యక్రియలు నిర్వహించే శ్మశానవాటికలో ఖననం చేయడం తగదని పెద్దలు అభ్యంతరం తెలిపారు. ఎస్సీలకు చెందిన శ్మశానంలో కూడా వెంకాయమ్మ మృతదేహాన్ని ఖననం చేయడానికి ఎస్సీ పెద్దలు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో మృతదేహాన్ని ఎక్కడ ఖననం చేయాలనే దానిపై అందరిలో సందిగ్ధత నెలకొంది. ఈ విషయం తెలియడంతో స్థానిక తహసీల్దార్ కె.శ్రీరమణి ఆదేశాల మేరకు వేడంగి, కవిటం వీఆర్‌ఓలు ఎన్.వెంకటేశ్వరరావు, జి.బాబూజీ అక్కడకు చేరుకున్నారు. స్థానిక ఎస్సై కె.రామకృష్ణ కూడా గ్రామానికి వచ్చారు. గ్రామ సర్పంచ్ మేకా నాగబాబుతో కలసి ఎస్సై, వీఆర్‌ఓలు అంత్యక్రియల విషయమై గ్రామపెద్దలు, మృతురాలి కుటుంబసభ్యులతో చర్చించినా చాలాసేపు ఏకాభిప్రాయం కుదరలేదు. మధ్యాహ్నం 1.30 గంటల వరకు అంత్యక్రియల నిర్వహణకు ఆటంకం ఏర్పడింది. పాలకొల్లు క్రైస్తవ శ్మశాన వాటికకు తీసుకెళ్లి అంతక్రియలు నిర్వహించాలని గ్రామ పెద్దలు, అధికారులు సూచించగా కుటుంబసభ్యులు అంగీకరించారు. దీంతో సమస్య పరిష్కారమైంది.



గ్రామ పెద్దలతో మాట్లాడుతున్న ఎస్సై కె.రామకృష్ణ

పేదకుటుంబానికి ఆర్థిక సాయం

పెనుమంట్ర : పేదకుటుంబానికి సహాయం అందించారు సోదరులైన మార్టేరుకు చెందిన అల్లం బులిరెడ్డి, భాస్కరరెడ్డి. గ్రామానికి చెందిన పులిదిండి సత్యం ఇటీవల చనిపోవడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ఇబ్బంది తెలుసుకున్న వారు స్పందించి రూ.4 వేలు నగదుతోపాటు, బియ్యం అందజేశారు. కాకొల్లు విజయ, సాకా రాజు, కర్రి సత్యనారాయణరెడ్డి, తలుపూరి శివ పాల్గొన్నారు.

22 నుంచి ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

పోడూరు : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కార్పొరేషన్‌లతో పాటు బీసీ ఫెడరేషన్‌ల ద్వారా సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 22వ తేదీ నుంచి 31వ తేదీ వరకు బ్యాంక్‌ల వారీగా ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎంకే ప్రసన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బ్యాంకుల వారీగా ఇంటర్వ్యూల వివరాలు

- పోడూరు ఇండియన్ బ్యాంక్ పరిధిలో పోడూరు, జగన్నాథపురం, మినిమించిలిపాడు గ్రామాల్లోని దరఖాస్తుదారులకు 22న ఉదయం 10.30 గంటలకు
- గుమ్మలూరు ఎస్‌బీఐ పరిధిలో గుమ్మలూరు, రావిపాడు, వద్దిపర్రు గ్రామాల నుంచి దరఖాస్తు చేసుకున్న వారికి 28వ తేదీ ఉదయం 10.30 గంటలకు
- జిన్నూరు ఇండియన్ బ్యాంక్ పరిధిలో జిన్నూరు, వేడంగి గ్రామాల్లోని దరఖాస్తుదారులకు 28వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు
- పెనుమదం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ పరిధిలో పెనుమదం, అప్పన్న చెరువు, మట్టపర్రు గ్రామాల్లోని దరఖాస్తుదారులకు 29వ తేదీ ఉదయం 10.30 గంటలకు
- కవిటం ఇండియన్ బ్యాంక్ పరిధిలోని దరఖాస్తుదారులకు 30వ తేదీన ఉదయం 10.30 గంటలకు
- కవిటం ఎస్‌బీఐ పరిధిలోని దరఖాస్తుదారులకు మధ్యాహ్నం 2 గంటలకు
- పండితవిల్లూరు ఎస్‌బీఐ పరిధిలోని దరఖాస్తుదారులకు 31న ఉదయం 10.30 గంటలకు

మద్యం దుకాణం తొలగించాలి

పెనుగొండ : దొంగరావిపాలెం బాపినీడు కాలనీలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని వెంటనే తొలగించాలని దొంగరావిపాలెం గ్రామస్తులు అధికారులకు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. దొంగరావిపాలెం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి తహసీల్దారు బొడ్డుశ్రీనివాసరావుకు, ఎక్సైజు అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. బ్యాంక్ కెనాల్ రోడ్డు పక్కన మద్యం దుకాణం ఏర్పాటు చేశారని, దీనివల్ల ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. మహిళలు, విద్యార్థినులు ఇదే దారిలో సిద్ధాంతం వైపు వస్తారని చెప్పారు. వీరంతా ఇక్కట్లకు గురవుతారని తెలిపారు. అధికారులు స్పందించి మద్యం దుకాణాన్ని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.



ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం సమర్పిస్తున్న గ్రామస్తులు

వెండితెర



ఆచంట	
కల్యాణచక్రవర్తి	: నేనే రాజు నేనే మంత్రి
పెనుగొండ	
మినర్వా	: జయ జానకి నాయక
వల్లూరు	
విజయకృష్ణ	: జయ జానకి నాయక
పాలకొల్లు	
గీతా అన్నపూర్ణ	: నేనే రాజు నేనే మంత్రి
మారుతి	: లై
దాసరి మినీ	: దువ్వాడ జగన్నాథం
శ్రీనివాస డీలక్స్	: జయ జానకి నాయక
శ్రీనివాస మినీ	: నిన్ను కోరి
శ్రీనివాస డీటీఎస్	: గ్రీన్‌కార్డు
తణుకు	
శ్రీలక్ష్మి	: జయ జానకి నాయక
మినీ లక్ష్మి	: లై
నరేంద్ర	: నేనేరాజు నేనే మంత్రి
మినీ నరేంద్ర	: నేనేరాజు నేనే మంత్రి
వెంకటేశ్వర	: జయ జానకి నాయక
ప్రత్యూష	: ఫిదా, లై
శ్రీ చిత్ర	: గౌతమ్ నంద
అత్తిలి	
వెంకట్రామా	: ఫిదా
కనకదుర్గ	: నక్షత్ర

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.

మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
   1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
   2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
   3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
   4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)
2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
   3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి
3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
   1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
   3) శశిశేఖర్ వెంపటి
   4) అశోక్ కుమార్ టాండన్
4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
   1) అమెరికా 2) జపాన్
   3) భారత్ 4) సింగపూర్
5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
   1) నైజీరియా 2) ఇథియోపియా
   3) ఈజిప్ట్ 4) అల్జీరియా
6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
   1) రిలయన్స్ కేపిటల్
   2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
   4) బజాజ్ కేపిటల్
7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
   1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
   2) వీసా 3) మాస్టర్ కార్డ్
   4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్
8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా-సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
   1) గంగ 2) గోదావరి
   3) నర్మద 4) బ్రహ్మపుత్ర
9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
   1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
   2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
   3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
   4) జాతీయ సాంకేతిక దినోత్సవం
10. 2017 మేలో 'దేవ్ దేవిద్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
    1) శ్రీనివాస్ కులకర్ణి
    2) సందీప్ చక్రవర్తి
    3) సోమనాథ్ భరద్వాజ్
    4) తను పద్మనాభన్
11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
    1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
    3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్
12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
    1) అక్షరాస్యత దశాబ్ది
    2) జీవ వైవిధ్య దశాబ్ది
    3) పేదరిక నిర్మూలన దశాబ్ది
    4) నిరాయుధీకరణ దశాబ్ది
13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
    1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
    3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా
14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
    1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ
15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) ఫ్రాన్స్ 2) జర్మనీ
    3) కెనడా 4) జపాన్





16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
    1) రాజస్థాన్ 2) జమ్ము-కశ్మీర్
    3) హరియాణా 4) పంజాబ్
17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
    1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
    3) అమూల్ థాపర్
    4) వివేక్ మూర్తి
18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
    1) చైనా, జపాన్
    2) మాల్దీవులు, ఫ్రాన్స్
    3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే
19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
    1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
    3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్
20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
    1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
    3) విప్రో 4) ఇన్ఫోసిస్
21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) సునయన సింగ్ 2) మీరా కుమార్
    3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి
22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) రాంశంకర్ కథేరియా
    2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
    4) యోగేంద్ర పాశ్వాన్
23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
    1) ఫ్రాన్స్ 2) ఇటలీ
    3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్
24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
    1) కేరళ హైకోర్టు
    2) అలహాబాద్ హైకోర్టు
    3) గుజరాత్ హైకోర్టు
    4) రాజస్థాన్ హైకోర్టు
25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
    1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
    3) స్వీడన్ 4) పోలాండ్
26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
    1) 7.1 2) 7.5
    3) 8.1 4) 8.2
27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
    1) చైనా 2) అమెరికా
    3) జర్మనీ 4) మెక్సికో
28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
    1) ఫ్రాన్స్ 2) యూకే
    3) జపాన్ 4) రష్యా
29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
    1) కెనడా 2) అర్జెంటీనా
    3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్
30. 2017 జూన్ 1న 18వ భారత్ - రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
    1) మాస్కో 2) వ్లాదివోస్తోక్
    3) సెయింట్ పీటర్స్‌బర్గ్
    4) ఎకాతెరిన్‌బర్గ్
31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
    3) కొలంబియా 4) పెరూ
32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
    1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
    3) కావ్య శివశంకర్
    4) మీరా దెథియా
33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
    1) పెంటేల హరికృష్ణ (భారత్)
    2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
    3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
    4) డింగ్ లీరెన్ (చైనా)
34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
    1) బెంగళూరు ఎఫ్‌సీ
    2) మోహన్ బాగాన్
    3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ
35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
    1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
    3) భారత్ 4) ఆస్ట్రేలియా
36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
    1) విరాట్ కోహ్లీ
    2) రవిచంద్రన్ అశ్విన్
    3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజారా
37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
    1) నేపాల్ 2) భారత్
    3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక
38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
    1) సెబాస్టియన్ వెటెల్
    2) కిమీ రైకోనెన్
    3) లూయిస్ హామిల్టన్
    4) నికో రోస్‌బర్గ్
39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
    1) చైనా 2) ఇండోనేసియా
    3) దక్షిణ కొరియా 4) భారత్
40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ-2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
    1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
    3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు

1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫీ అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేద్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం

The synonym of Evidence is:



K. Lalitha Bai
Subject Expert





MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.
1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman Rushdie's maintained that his writing has all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly reduce the risk of rickets and also aid for sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim to save nothing less than the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents lies the clauses that make a fool out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that to do it endangers the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory


33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful

34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2


నిర్మాణంలో ఉన్న ఆకివీడులోని భీమేశ్వరస్వామి ఆలయం

వందా..
రెండొందలా..
ఏకంగా 450 ఏళ్ల నాటి చరిత్ర ఆకివీడులోని మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి ఆలయం సొంతం. ఆ పురాతన ఆలయం కాలక్రమేణా జీర్ణోద్ధరణకు చేరడంతో ఆనాటి వైభవానికి దీటుగా పునర్నిర్మాణం సాగుతోంది. దేవాలయ గోడలు, ప్రహరీలపై సుమారు 300 దేవతామూర్తుల విగ్రహాలను శిల్పులు చెక్కుతుండడం విశేషం.



చరిత్రను చాటేలా పునరుజ్జీవం

- గత వైభవాన్ని తలపించేలా నిర్మాణం
- 450 ఏళ్ల చరిత్రను ప్రతిబింబించేలా ఏర్పాట్లు
- ఆకివీడు భీమేశ్వరస్వామి ఆలయ నిర్మాణం

ఆకివీడు :

ఆకివీడులోని మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి ఆలయాన్ని 450 ఏళ్ల క్రితం అప్పటి రాజులు నిర్మించారు. స్థానికంగా ఎంతో పేరొందిన ఈ ఆలయం కాలగర్భంలో కలిసిపోయింది. ఆలయం శిథిలావస్థకు చేరడంతో పునర్నిర్మాణం చేపట్టారు. రూ.1.50 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. ఆలయంపై 90కి పైగా విగ్రహాల్ని, స్తంభాలపై 100 విగ్రహాల్ని, ప్రహరీలపై మరో 100 విగ్రహాల్ని నిర్మించారు. వినాయకుడి అన్ని అవతారాలతో విగ్రహాల్ని తయారు చేశారు. ఆలయ ప్రాంగణంలోనూ, ఇతర ప్రాంతాల్లో ఏ దిక్కున ఏ దేవుడు ఉండాలనే విషయాన్ని తెలియజేస్తూ విగ్రహాల ఏర్పాటు జరిగింది. ఆలయ మండపంలో 12 రాసుల బొమ్మల్ని చెక్కించారు. ఆలయ ముఖ మండపం, గాలిగోపురం నిర్మించాల్సి ఉంది. అంతరాలయం, వినాయకుడు, పార్వతీదేవి ఆలయాలు కూడా అద్భుతంగా నిర్మించారు. ఆలయ ప్రాంగణాన్ని పాలరాతితో నిర్మించనున్నారు. వినాయకుడు, పార్వతీదేవి విగ్రహాల్ని తంజావూరు నుంచి తీసుకువచ్చారు. 450 ఏళ్ల నాటి ఏక శివ లింగాన్ని గర్భగుడిలో ప్రతిష్ఠించనున్నారు. ప్రహరీల వద్ద కూడా అన్ని రకాల దేవుళ్ల విగ్రహాల్ని శిల్పులు చెక్కుతున్నారు.

విగ్రహాలకు జీవం పోస్తున్న శిల్పి

భీమేశ్వరస్వామి ఆలయంలో చెక్కుతున్న విగ్రహాలు జీవం పోసినట్టుగా ఉన్నాయి. కాకినాడకు చెందిన కె.శంకరం శిల్పి తన శిష్యులు 12 మందితో కలిసి సుమారు 300లకు పైగా విగ్రహాల్ని ఆలయ ప్రాంగణంలో చెక్కారు. వీటికి రంగులు అద్దాల్సి ఉంది.

అద్భుత శిల్పకళ

పురాతన ఆలయంలోని శిల్పకళకు దీటుగా నిర్మించాలని ఆలయ కమిటీ నిర్ణయించింది. దాతల సహకారంతో ఖర్చుకు వెనుకాడకుండా అద్భుతంగా నిర్మాణం చేపట్టారు. స్థానికులను నిర్మాణం ఎంతో ఆకట్టుకుంటోంది.



అందరి సహకారంతో అభివృద్ధి



అందరి సహకారంతో ఆలయ పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో ఎక్కడా లేని విధంగా ఆలయం నిర్మించాలనే తలంపుతో 300కు పైగా దేవుళ్ల విగ్రహాల్ని ఏర్పాటు చేస్తున్నాం. అతి ఎత్తైన పురాతన శివలింగాన్ని ప్రతిష్ఠించి, తంజావూరు నుంచి తీసుకువచ్చిన వినాయక, పార్వతీదేవి విగ్రహాల్ని ప్రతిష్ఠించనున్నాం. ధ్వజస్తంభం, గాలిగోపురం, ప్రతిష్ఠా కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం.
– సన్నిధి రామ వెంకటేశ్వరరావు, చైర్మన్, భీమేశ్వరస్వామి ఆలయం, ఆకివీడు

మనసున్న మారాజు



మొగల్తూరు : మూడు వందల ఏళ్ల చరిత్ర కలిగిన రాజ కుటుంబం వారిది. ఒకప్పుడు మన ప్రాంతాన్ని ఏకచత్రాధిపత్యంగా పరిపాలించారు. బ్రిటిష్ పాలన వచ్చాక ఆ సంస్థానం వారి చేతుల్లోకి వెళ్లింది. పూర్వీకులు ఇచ్చిన ఆస్తులు క్రమేణా కరిగిపోయాయి. అయినా తనకున్న దానిలో నుంచే దాన, ధర్మాలను వీడకుండా కొనసాగిస్తున్నారు మొగల్తూరు కోట సంస్థానాధీశుల వారసుడు రాజా కలిదిండి కుమార రామరాజా బహద్దూర్. ఇప్పటికీ ప్రతి నెలా 9వ తేదీన మొగల్తూరు కోటలోని తన నివాసంలో 100 మంది పేద వృద్ధులకు బియ్యం, నగదు పంపిణీ చేస్తున్నారు. చలికాలంలో దుప్పట్లు ఇస్తూ మనసున్న మారాజుగా పేదల మదిలో నిలుస్తున్నారు. మొగల్తూరు సంస్థానం చివరి పాలకులైన రాజా కలిదిండి లక్ష్మీనరసింహరాజా బహద్దూర్, రాజేశ్వరీదేవిలకు ఆఖరి సంతానంగా కుమార రామరాజా (రాంబాబు) 1934లో జన్మించారు. ఆయన పుట్టిన నాటికి మొగల్తూరు సంస్థానం బ్రిటిష్ వారి చేతుల్లో ఉంది.

మనసును కదిలించిన పాట

అమ్మా ఆకలి.. బాబూ ఆకలి.. పిల్లలు గన్న ఓ తల్లులారా.. మీ పిల్లలం మేమనుకోండి.. కాదనకండి.. లేదనకండి.. అంటూ 45 సంవత్సరాల క్రితం వచ్చిన ఓ సినిమా పాట ఆయన మనసు కదిలించింది. అప్పటి నుంచి మానవ సేవయే పరమార్థంగా భావించి పేద విద్యార్థులను చదివించడం, వికలాంగులకు, వృద్ధులకు నెలనెలా పింఛన్లు ఇస్తూ ఆదుకుంటున్నారు. తన వాటాకు వచ్చిన ఆస్తి కరిగిపోయినా భార్య పేరిట వచ్చిన ఆస్తినంతా ఈ విధంగా ఖర్చు చేస్తున్నారు. భార్య జానికీదేవి, కుమారులు, కుమార్తెలు సహకరించడంతోనే తాను పేదలకు సహాయం చేస్తున్నానని రాంబాబు తెలిపారు. ప్రతి నెలా పేదలకు బియ్యం, నగదు పంపిణీతో పాటు 45 ఏళ్లుగా ఆయన పుట్టిన రోజైన డిసెంబర్ 7న దుస్తులు పంపిణీ చేస్తున్నారు.


బియ్యం, నగదు తీసుకునేందుకు బారులు తీరిన పేదలు, రాజా కలిదిండి కుమార రామరాజ బహద్దూర్








క్లిక్.. ఫ్లాష్.. సెల్ఫీ

నేడు ఫొటోగ్రఫీ దినోత్సవం


అప్పటి కెమెరాతో నందం తాతయ్య

ఫొటో.. మధురజ్ఞాపకాల సమాహారం. ప్రకృతి అందం కంటి కెమెరాలో నిక్షిప్తమవుతుంది. ఫొటో కలకాలం చెరగని స్మృతిగా నిలిచి ఉంటుంది. జ్ఞాపకాల దొంతరలను స్ఫురణకు తెస్తుంది. బాల్యం.. యవ్వనం.. కౌమరం.. వృద్ధాప్యం.. వయసు ఏదైనా ఫొటోలలో చూసుకుంటే ఆ కిక్కే వేరు. నేడు ఆ నేత్రానందాల స్మృతుల పండగ. ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆ పాత మాధుర్యాలపై వన్ క్లిక్.. ఫ్లాష్.


మొట్టమొదటి కెమెరా

తాడేపల్లిగూడెం/ తాడేపల్లిగూడెం రూరల్/ ఏలూరు (ఆర్ఆర్ పేట) :

ఫొటో అంటే కాంతి. గ్రఫీ అంటే రాత. అంటే కాంతితో రాయడాన్ని ఫొటోగ్రఫీ అంటారు. ఫొటోగ్రఫీ 1550 ప్రాంతంలో కుంభాకార కటకం సహాయంతో కెమెరాలతో ఫొటోలు తీసేవారు. ఆ తర్వాత బ్రిటిష్ శాస్త్రవేత్తలు లూయిస్ జీక్స్ వాండ్ డాగ్గిర్, ఫెన్నీఫాక్స్ టాల్‌బాట్ సంయుక్తంగా చేసిన పరిశోధనలు ఫలవంతమై ఆధునిక ఫొటోగ్రఫీ ఆవిర్భవించింది. ఈ పరిణామక్రమంలో 1850 నాటికి ఫొటోగ్రఫీ వేగంగా అభివృద్ధి చెందింది. ఫ్రాన్స్ దేశానికి చెందిన జోసఫ్ నైస్‌ఫోర్ నీప్సి 1816లో స్వయంగా కెమెరాను రూపొందించారు. 1826–29వ సంవత్సరం మధ్య లూయిస్ డాగూరేతో కలిసి జోసఫ్ శాశ్వతమైన కెమెరాను తయారు చేశారు. 1839 ఆగస్టు 19న డాగురే నుంచి ఫ్రెంచ్ ప్రభుత్వం కెమెరా పేటెంట్ హక్కులు కొనుగోలు చేసి ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందచేసింది. ఆ రోజునే ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. మొదట 124జి ఫిల్మ్‌పై చిత్రాలను ప్రింట్ వేసే వారు. మారుతున్న కాలానికనుగుణంగా 35 ఎంఎం ఫిల్మ్‌పై ఛాయాచిత్రాలను తీసి, ఆ ఫిల్మ్‌ను డార్క్ రూమ్‌లో డెవలప్ చేసి ఇచ్చేవారు. అనంతరం 1975లో స్టీవ్ శాసన్ అనే వ్యక్తి 23 సెకన్లలో దృశ్యీకరించే డిజిటల్ కెమెరాను తయారు చేశాడు. డిజిటల్ రంగంలో చోటు చేసుకున్న సరికొత్త మార్పుగా పేర్కొన్నారు. 1980వ దశకంలో కమర్షియల్ డిజిటల్ కెమెరా అందుబాటులోకి వచ్చింది. ఇదే కెమెరా మారుతున్న డిజిటల్ రంగాని కనుగుణంగా సరికొత్త సొబగులను అందిపుచ్చుకుంది. అదే విధంగా 1930లో వీడియో కెమెరా అందుబాటులోకి వచ్చింది. 1935 నాటికి బ్లాక్ అండ్ వైట్ ఫొటోలో వినూత్నమైన మార్పులు వచ్చాయి. రంగుల ఫొటోల ప్రపంచం కాంతులీనింది. జార్జి ఈస్ట్‌మన్ అనే శాస్త్రవేత్త జార్జి ఈస్ట్‌మన్ కొడాక్ పేరుతో ఒక సంస్థను నెలకొల్పి తొలిసారిగా రోల్ ఫిల్మ్‌ను తయారు చేశారు. 1980వ దశకంలో వీడియో కెమెరా వినియోగం విస్తరించింది. ప్రస్తుతం 5డీ సిరీస్‌లో డిజిటల్ కెమెరాలు, 4కె సిరీస్‌లో వీడియో కెమెరాలు అందుబాటులోకి వచ్చాయి. వీటితో ఎంత దూరంలో ఉన్న చిత్రాన్నైనా మరింత స్పష్టంగా చిత్రీకరించవచ్చు. ఎత్తయిన ప్రదేశాల నుంచి సైతం ఫొటో, వీడియోలను చిత్రీకరించే డ్రోన్ వంటి పరికరాలు అందుబాటులోకి వచ్చాయి.

సాంకేతికతలో ఎన్నో మార్పులు..

చిన్నతనంలో పాఠశాలలో గ్రూపు ఫొటోలు తీయించుకున్న అనుభవాలు చాలా మందికి పదిలంగా ఉంటాయి. నల్లగుడ్డ కప్పి ఉన్న స్టాండుకు అమర్చిన ఒక కెమెరాతో ఫొటోలు తీయడానికి నల్లని గుడ్డలోకి తలనుపెట్టి క్లిక్ మనిపించేవారు. దీనికని ఫీల్డ్ కెమెరా అంటారు. అక్కడి నుంచి కెమెరాలు అనేకవిధాలుగా రూపాంతరం చెందుతూ వచ్చాయి. అనేక సొబగులు అద్దుకుని, సాంకేతికతను సొంతం చేసుకుని ఫొటోలకు నగిషీలు అద్దుతున్నాయి. సోడియం వంటి ద్రావణాలు ఉపయోగించి డార్క్‌రూంలోకి వెళ్లి ఆ ఫొటోలు కడిగే రోజులు పోయాయి. ఆదిలో ఒక గ్రూప్ ఫొటో తీయాలంటే ఫొటోగ్రాఫర్‌కు వారం రోజులు పట్టేదట. అప్పట్లో ఉన్న ఫీల్డు కెమెరాలో లెన్సులు సరిచేసుకుని, మంచి వేసవిలో మిట్ట మధ్యాహ్నం ఫొటో తీయించుకునే వారందరినీ ఒక చోటకు చేర్చితేనే గానీ ఫొటో తీయడం సాధ్యపడేది కాదట. దానిని ప్రింట్ వేయడానికి మరో 10 రోజులు పట్టేదని అలనాటి ఫొటోగ్రాఫర్లు చెబుతుంటే విచిత్రంగా అనిపిస్తుంది. డిజిటల్ యుగం వచ్చాక వచ్చిన మార్పులు అన్నీ ఇన్నీ కావు. ఒకప్పుడు ఫొటోలు తీసేందుకు ప్రత్యేకంగా కెమెరాలు ఉండగా నేడు అదే క్వాలిటీతో సెల్‌ఫోన్‌లో కెమెరాలు అమర్చారు. దీంతో ప్రస్తుతం అంతా సెల్ఫీల కాలం నడుస్తోంది. ప్రొఫెషనల్స్ తప్ప కెమెరాలను పెద్దగా ఎవరూ ఉపయోగించడం లేదు. గతంలో ఏలూరు, పాలకొల్లు, అత్తిలి, భీమవరం, తణుకు, నిడదవోలు ప్రాంతాలలో పేరెన్నిగన్న ఫొటో గ్రాఫర్లు ఉండేవారు. అలాంటి వారు జిల్లాలో ప్రస్తుతం ఇద్దరు, ముగ్గురు మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం ఈ రంగంలోకి ఎక్కువ మంది అమెచ్యూర్స్ ప్రవేశించారు. పనితనంపై కంటే డిజిటల్ జ్ఞానాన్ని వినియోగించుకోవడంలో నైపుణ్యం సాధిస్తున్నారు.

– ఫొటోలు : ఎస్‌కె.రియాజ్












ఫొటోగ్రఫీలో తాతయ్య

తాడేపల్లిగూడెం : అత్తిలికి చెందిన నందం తాతయ్య ఫొటోగ్రఫీలో జిల్లావ్యాప్తంగా పేరొందారు. ఆయన వయసు 60 కాగా 50 ఏళ్ల అనుభవం ఆయన సొంతం. పదో ఏట ఫొటో స్టూడియోలో పనిచేసేందుకు చేరిన ఆయన ఫొటోగ్రఫీలో వచ్చిన అనేక మార్పుల్లో భాగస్వాములయ్యారు. అప్పట్లో ల్యాబ్‌లో నలుపు తెలుపు చిత్రాలు వేసే పనిపై ఆకళింపు సంపాదించిన ఆయన ఇప్పటికీ అత్తిలిలో శ్రీలక్ష్మి ఫొటో స్టూడియో నిర్వహిస్తున్నారు. ప్లేట్ కెమెరా నుంచి ఫీల్డ్ కెమెరా, ఫిల్మ్ కెమెరా, 12 స్నాప్స్ రీల్ కెమెరా, 36 రీల్ కెమెరాలను వినియోగించినట్టు ఆయన తెలిపారు. టువీ క్యాబినెట్, నాలుగు ఇంటు ఆరు, ఫుల్ సైజు ఫొటోలను ప్లేట్ కెమెరాలో తయారు చేసిన అనుభవం తాతయ్యకు ఉంది. జిల్లా ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. ఫొటోగ్రఫీ పోటీల్లో అనేక బహుమతులు సాధించారు. పిఠాపురంలోని శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం ఆస్థాన ఫొటోగ్రాఫర్‌గా సేవలందిస్తున్నారు.


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉప గ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా



ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి



ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

root
hike
nail
lizard
donkey
crayon
chicken
cracker


k	r	l	i	z	a	r	d	z
r	n	e	k	c	i	h	c	g
e	d	q	a	h	i	z	z	n
k	a	x	e	s	z	k	d	o
c	x	m	e	c	t	n	o	y
a	s	s	k	a	o	a	n	a
r	r	u	i	n	o	i	k	r
c	e	w	h	w	r	l	e	c
k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.



అంకెలు కలపండి.. రంగులు వేయండి





రాయకుదురులో ఉమామూలేశ్వరస్వామికి వెండి పానపట్టం అందజేస్తున్న భక్తులు

ఉమామూలేశ్వరుడికి వెండి పానపట్టం

వీరవాసరం : రాయకుదురులో వేంచేసిన ఉమామూలేశ్వరస్వామికి 6 కిలోల వెండితో చేయించిన పానపట్టం, శివలింగ కవచాన్ని శుక్రవారం భక్తులు సమర్పించారు. గుడాల రామారావు–మల్లమాంబ, గుడాల హరిబాబు–ఉషా చైతన్య, గుడాల నాగాంజనేయులు–స్వాతి, కొమ్మిరెడ్డి శ్రీనివాస్–గీత కుసుమకుమారి దంపతులు 3.5 కిలోల వెండి, స్వామి వారికి 10 గ్రాముల స్వర్ణ నేత్రాలు సమర్పించారు. దారా నాగేశ్వరరావు–సర్వామణి దంపతులు కిలో వెండి, నార్కెడిమిల్లి కాశీఅన్నపూర్ణ, పచ్చిగోళ్ల సత్యకృష్ణగుప్త, వాసు, భవాని కిలో వెండి తదితర మొత్తం సుమారు 6 కిలోల వెండితో స్వామివారికి పానపట్టం, శివలింగ కవచం తయారు చేయించారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, హోమం చేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ గుడాల వెంకటేశ్వరరావు, ఆలయ ప్రధాన అర్చకులు శంకరమంచి కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

గో సంరక్షణ ట్రస్టుకు రూ.7 లక్షల విరాళం

దేవరపల్లి : ద్వారకాతిరుమల దేవస్థానం ఆధ్వర్యంలోని శ్రీవారి గోసంరక్షణ ట్రస్టుకు ఓ అజ్ఞాత భక్తురాలు శుక్రవారం రూ.7 లక్షల విరాళం అందజేశారు. ఆన్‌లైన్ ద్వారా ఈ విరాళాన్ని ఆమె ఆలయ కార్యాలయానికి పంపించారని దేవస్థానం ఈఓ వేండ్ర త్రినాథరావు తెలిపారు. గో సంరక్షణకు విరాళం ఇచ్చిన అజ్ఞాత భక్తురాలిని ఆయన అభినందించారు. హిందూమతంలో గోవుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, గో సంరక్షణకు దాతలు విరివిగా విరాళాలు అందిస్తుండటం శుభపరిణామమని ఈఓ పేర్కొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో హస్మత్‌కు పతకం

పెదపాడు : సీఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ బ్రాంచి విద్యార్థి మీర్జా హస్మత్‌బేగ్ 4వ అంతర్జాతీయ కాయ్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించాడని కళాశాల ప్రిన్సిపల్ జి.సాంబశివరావు తెలిపారు. అమృతసర్‌లో నిర్వహించిన ఈ పోటీలలో భారత్, అమెరికా, కెనడా, ఇరాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, నేపాల్ దేశాల క్రీడాకారులు పాల్గొన్నారని వివరించారు. హస్మత్‌బేగ్ 18 ఏళ్ల, 55 కిలోల విభాగంలో పతకాన్ని సాధించాడని కళాశాల క్రీడా విభాగం హెడ్ కె.సంజీవరావు తెలిపారు. సీఆర్‌ఆర్ విద్యాసంస్థల అధ్యక్షుడు కొమ్మారెడ్డి రాంబాబు, పలు విభాగాల అధిపతులు హస్మత్‌బేగ్‌ను అభినందించారు.



హస్మత్‌బేగ్‌ను అభినందిస్తున్న సీఆర్‌ఆర్ విద్యా సంస్థల చైర్మన్ రాంబాబు

రేపు జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం

ఏలూరు రూరల్ : జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం ఆదివారం ఏలూరులో నిర్వహించనున్నట్టు అసోసియేషన్ కార్యదర్శి టి.కొండలరావు ఓ ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడు సీఆర్ లెనిన్ ఆధ్వర్యంలో ఏలూరు కోటదిబ్బ ప్రభుత్వ బాలుర పాఠశాలలో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే సమావేశంలో హ్యాండ్‌బాల్ క్రీడ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించనున్నట్టు వివరించారు.

నేడు జిల్లా అండర్-19 గేమ్స్ జట్ల ఎంపిక

తాడేపల్లిగూడెం రూరల్ : ఆరుగొలనులోని సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో శనివారం అండర్–19 గేమ్స్ జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్టు ఇన్‌చార్జి ప్రిన్సిపల్ జి.ఇజ్రాయేల్, పీడీ కె.జయరాజు తెలిపారు. కబడ్డీ, హ్యాండ్‌బాల్, సాఫ్ట్ బాల్, చెస్, త్రోబాల్ విభాగాల్లో జిల్లా జట్లను ఎంపిక చేస్తారన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు.

'సాక్షి' ఆధ్వర్యంలో భీమవరంలో

క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక

భీమవరం : క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక సెప్టెంబర్ 3న భీమవరం ఏఎస్‌ఆర్ నగర్‌లోని అల్లూరి సీతారామరాజు సేవ సమితి భవనంలో నిర్వహించనున్నారు. క్షత్రియ సామాజిక వర్గంలో వివాహ సంబంధాలు చూసుకోవటం సులభతరం చేయటానికి ఈ పరిచయ వేదిక మీకు ఎంతో ఉపయోగకరం. తమ పిల్లల వివాహ సంబంధాల కోసం ఈ వివాహ వేదికలో పాల్గొనాలనుకునే తల్లిదండ్రులు ఆగస్టు 29 లోపు సాక్షి కార్యాలయంలో వధూవరుల వివరాలు, ఫొటోతోపాటు రూ.1,300 చెల్లించి నమోదు చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి వధూవరుల ఫొటో, వివరాలు ఉన్న సీడీ అందజేస్తారు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబరు : 99102 03717.